
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 31, ఆగష్టు 2023 | 16 పేజీలు




2లో...

## సెప్టెంబర్ 2,3 తేదిలలో ఓటర్ నమోదు పై పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపెయిన్

**కలెక్టర్ ఆర్.వి.కర్ణన్**

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో సెప్టెంబర్ 2,3 తేదీలలో ఓటర్ జాబితాలో ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులపై ఎన్నికల సంఘం ఆదేశాలననుసరించి

2లో...



## ప్రేమానురాగాలకు ప్రతీక.. రక్షా బంధన్

2లో...

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : అన్నా చెలెళ్లు, అక్కా తమ్ముళ్ల ప్రేమానురాగాలు తెలిపే పండుగ రక్షాబంధన్. ఒకప్పుడు రాఖీ పండుగను ఉత్తరాదిన ఎక్కువగా జరుపుకునే వారు. క్రమేణా రాఖీ పండుగ సోదరీ సోదరుల అనురాగానికి ప్రతీకగా మారింది. జాతీయ పండుగలా దేశవ్యాప్తంగా రాఖీ పండుగను జరుపుకుంటున్నారు. సోదరులు క్షేమంగా ఉండాలని అక్కా చెల్లెళ్లు రాఖీ కట్టి ప్రేమ, ఆప్యాయతలను చాటుకుంటారు. ఇదే సందర్భంలో సోదరీమణులకు అండగా ఉంటామని అన్నదమ్ములు భరోసా ఇస్తారు. శ్రావణమాసంలో వచ్చేరక్షాబంధన్‌ను గురువారం జిల్లాలో నిర్వహించుకోనున్నారు.

కష్ట సుఖాలలో తోడుండే అన్నదమ్ములతో పాటు నేస్తాలను సోదరులుగా భావిస్తూ ఆడపడుచులు రాఖీలు కట్టే వేళైంది. గురువారం రాఖీ పండుగ కావడంతో 3, 4 రోజుల ముందు నుంచే దూర ప్రాంతాలలో ఉండే సోదరుల ఇళ్లకు వెళ్లడానికి సిద్దమైన ఆడపడుచులు రాఖీలు కొనుగోలు చేశారు. ఈసారి పండుగ కోసం విభిన్నమైన డిజైన్లలో రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. రాఖీల

## టిక్కెట్ల కోసం ఆశావహుల...
# ప్రయత్నాలు



2లో...

- కొనసాగుతున్న దరఖాస్తుల వడపోత
- సెప్టెంబర్ 2న ప్రకటించనున్న తొలి జాబితా
- ఒకే కుటుంబంలో రెండు టిక్కెట్లు ఇచ్చేనా?
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 130 దరఖాస్తులు
- కసరత్తు చేస్తున్న ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ



ప్రభాతవార్త, సూర్యాపేట :జరగబోయే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తరపున టిక్కెట్లు ఆశించే ఆశావహులు చేసుకున్న దరఖాస్తుల పరిశీలన ప్రారంభమైంది. ఈ నెల 18 నుండి 25 వరకు ధరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 29న హైద్రాబాద్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ టిక్కెట్ల కేటాయింపుపై కసరత్తు ప్రారంభించింది. ఆశావహులు టిక్కెట్లు పొందేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. వారికున్న పలుకుబడిని ఉపయోగించి టిక్కెట్లు సాధించాలని వివిధ మార్గాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ధరఖాస్తుల పరిశీలన, టిక్కెట్ల ఖరారు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీకి తలనొప్పిగా మారింది. వచ్చిన ధరఖాస్తులు చూస్తే వడబోత ఇబ్బందిగానే తయారైంది. బిసి, ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు యువతకు కూడా టిక్కెట్లు ఇచ్చే విషయమై పార్టీ అధిష్టానం ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తుంది.

## జిల్లాల వారి సమీక్షా సమావేశాలు..
# బీజేపీకి కలిసొస్తాయా!

- బండి సంజయ్ తర్వాత కార్యకర్తల్లో తగ్గిన జోష్..!
- జాతీయస్థాయి నాయకుల్లో ఉన్న పట్టుదల స్థానిక నాయకుల్లో లేదు.!



భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణలో అధికారం చేపట్టాలని దృఢ సంకల్పంతో కార్యకర్తలను, నాయకులను పరుగులు పెట్టిస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వ ఆశలను రాష్ట్ర నాయకత్వం ఎంతవరకు సక్సెస్ చేస్తారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బివిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కంటే ముందుగా ఎన్నికలను ఎదుర్కొవడానికి పకడ్బందీ వ్యూహంతో బీజేపీ పార్టీ శ్రేణులను కార్యోన్ముఖులను చేస్తుంది. అందులో భాగంగా ఆ పార్టీ చేపట్టిన ఉమ్మడి జిల్లాల ఐక్య కార్యాచరణ సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు. ఈ సమావేశాల ద్వారా క్యాడర్ ఎంతవరకు వ్యూహ రచనలను విజయవంతం చేస్తాయి. సమావేశాలకే పరిమితమా లేక బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి ఓట్లను వేయించుకోగలుగుతారా అనేది చర్చ జరుగుతుంది. బీజేప పట్టణాలకే పరిమితమై గ్రామీణ స్థాయిలో కేడర్ చాలా బలహీనంగా ఉందని, దీనికి తోడు ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రత్యార్థులను ఎదుర్కొనే బలమైన అభ్యర్థులు లేరని, ఇక ప్రత్యర్థులను ఎదుర్కొనేది ఎలా అనే ప్రశ్న పార్టీ శ్రేణుల్లో కలుగుతుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు చరిష్మా కొంతవరకు పనిచేసిన పార్టీని గెలిపించే పరిస్థితులు కనిపించడం లేదు. బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో క్యాడర్‌లో ఉత్సాహం, ఉద్రేకం, జోష్‌తో పరుగులు తీశారు.

## వివిధ బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణమాఫీ

2లో...

ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రైతుల యొక్క పంట రుణాల మాఫీని ఒక లక్ష రూపాయల వరకు కుటుంబానికి వివిధ బ్యాంకుల ద్వారా రుణమాఫీ చేయడం జరిగింది. దీనికి సంబంధించిన కలెక్టర్ ఆదేశాల మేరకు నకిరేకట్ల

## ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి

- ఇకపై ప్రతివారం ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షలు జరుగుతాయి
- నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్ సర్చ్ చేస్తూ ఉండాలి
- నోడల్ అధికారుల సమావేశంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

భువనగిరి, ప్రభాతవార్త : రాబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై సంపూర్ణ అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అదికారి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి నోడల్ అధికారులకు సూచించారు. బుధవారం



2లో...

## ప్రేమానురాగాలకు ప్రతీక రక్షాబంధన్

### (మొదటి పేజీ తరువాయి..)

మార్కెట్‌లో రాఖీల సందడి..

ఈసారి మార్కెట్‌లో చిన్నారులకు స్పైడర్‌మ్యాన్, చోటా భీమ్, బెన్‌టెన్, డోరేమాన్, జెర్రీ హనుమాన్ వంటి వెరైటీ కార్టూన్ల రాఖీలు, యువత కోసం ఫ్యాన్సీ స్టోన్స్ రాఖీలు లభిస్తున్నా య్యి. జిల్లా కేంద్రంలో రాఖీల కోసం ప్రత్యేకమైన దుకాణాలు వెలిశాయి. పశ్చిమబెంగాల్, గుజరాత్, మహారాష్ట్రల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. చిరువ్యాపారులు తోపుడు బండ్లపై రాఖీలను పెట్టుకొని కార్మిక వాడలలో అమ్మకాలు సాగించారు. ఈసారి రుద్రాక్ష, స్టోన్ రాఖీలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. కుందన్‌ల మెరుపులు, జరీతోపాటు స్పంజ్‌తో తయారు చేసిన రాఖీలు మార్కెట్‌లోకి వచ్చాయి. పాతకాలంలో అతి పెద్దగా ఉండే రాఖీలు కట్టుకునేవారు. మళ్లీ ఆ ట్రెండ్ వచ్చింది. మార్కెట్‌లో రూ.50 నుండి రూ.100లు పెద్ద రాఖీలు వి క్రయిస్తున్నారు. చిన్న పిల్లల రాఖీలు రూ.10 నుంచి రూ.30వరకు స్టోన్ రాఖీలు రూ.25నుంచి రూ.300 వరకు లభిస్తున్నాయి. ఒక గ్రాము వెండితో తయారు చేసిన రాఖీలు కూడా మార్కెట్‌లో లభిస్తున్నాయి.

వివిధ రాష్ట్రాలలో..

తెలంగాణ, ఆంధ్రలో రాఖీగా పిలిస్తే మహారాష్ట్ర, గోవా, గుజరాత్‌లలో నార ళ్యల్‌పూర్ణిమ, ఒరిస్సాలో బ్రహ్మపూర్ణిమ, ఉత్తరాఖండ్‌లో జనోపున్య, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, బీహార్‌లలో ఖజరీ పూర్ణిమగా పిలుస్తూ పండుగ జరుపుకుంటారు.

జంధ్యాల పూర్ణిమ...

శ్రావణ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమ (నూలు పౌర్ణమి)గా జరుపుకుంటారు. యజ్ఞోపవేతాన్ని శ్రావణ పూర్ణిమ రోజు మార్చుకుంటారు. సంవత్సరం మధ్యలో మార్చుకోవలసిన అవసరం ఉన్నా శ్రావణ పూర్ణిమనాడు విధిగా నూతన ధారణ చేస్తారు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములకువారి క్షేమాన్ని కోరుతూ రక్షగా రాఖీ కట్టి పండుగను జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. శ్రావణ పూర్ణిమరోజు రక్ష కట్టేవారు కోరిన వరాలు పొందే పవిత్ర దినంగా జరుపుకుంటారు. ఇదే సందర్భంలో ఉపనయం అయిన బ్రాహ్మణ, వైశ్య, పద్మశాలీ ఇతర కులాలవారు యజ్ఞోపవీతాలను మార్చుకుంటారు.

## టిక్కెట్ల కోసం ఆశావహుల ప్రయత్నాలు

### (మొదటి పేజీ తరువాయి..)

అన్ని కోణాల నుండి ఆలోచించే వ్యతిరేకత ఏర్పడకుండా అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థులకు టిక్కెట్లు కట్టబెట్టే పనిలో కమిటీ ఉంది. ఒకే కుటుంబంలో ఇద్దరికి టిక్కెట్లు ఇస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ క్రమంలోనే నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి మధ్య హైద్రాబాద్ గాంధీ భవన్‌లో వాగ్వివాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. సమావేశం మధ్యలోనే ఉత్తమ్ వెళ్లిపోయారు. కోదాడ నుండి నలమాద పద్మావతిరెడ్డి, హుజూర్‌నగర్ నుండి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల నుండి జానారెడ్డి కుమారులు కుందూరు జయవీర్‌రెడ్డి, రఘువీర్‌రెడ్డిలు టిక్కెట్లు ఆశిస్తున్నారు. వారు ధరఖాస్తులు కూడా చేసుకున్నారు. ఈ విషయంలో అధిష్టానం, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ ఏమి చేయనుందో వేచి చూడాలి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాల నుండి ఆశావహులు 130 మంది టిక్కెట్లకు ధరఖాస్తులు చేసుకున్నారు. వడపోతకు కసరత్తు చేస్తున్నారు. ధరఖాస్తులు చేసిన పలువురు పూర్తి వివరాలను పేర్కొనకపోవడంతో పరిశీలన స్క్రీనింగ్ కమిటీకి సమస్యగా మారింది. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చేందుకు స్క్రీనింగ్ కమిటీ యోచిస్తుంది. సెప్టెంబర్ 2న తొలి జాబితా ప్రకటించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. అత్యధికంగా 23 ధరఖాస్తులు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుండి వచ్చాయి. అతి తక్కువగా రెండు ధరఖాస్తులు నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి వచ్చాయి. ఇది ఇలా ఉండగా టిక్కెట్లు ఖరారు చేయడం ఒక ఎత్తయితే టిక్కెట్లు ఆశించి భంగపడిన వారిని బుజ్జగించడం మరో ఎత్తు. టిక్కెట్లు రాని వారు అసంతృప్తికి గురై అసమ్మతివాదులుగా మారే అవకాశం ఉన్నందున ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా ముందు జాగ్రత్తగా పరిపరి విధాలుగా ఆలోచించి స్క్రీనింగ్ కమిటీ నిర్ణయం తీసుకోనుంది. లేని పక్షంలో గెలుపు గుర్రాలు నష్టపోయే ప్రమాదం ఉంది. బిఆర్ఎస్ ముందుగానే టిక్కెట్లు ఖరారు చేయడంతో ఒక్కసారిగా అసమ్మతి జ్వాలలు అలుముకున్నాయి. నేటికీ అసమ్మతి వాదులను బుజ్జగించే పనిలో బిఆర్ఎస్ అధిష్టానం ఉంది. కాంగ్రెస్ కూడా త్వరగా టిక్కెట్లు నిర్ణయిస్తే అనూహ్యంగా అసమ్మతి ఏర్పడితే నచ్చజెప్పి అందరినీ ఒకతాటిపైకి తెచ్చి ఎన్నికల్లో ఐక్యతారాగాలు వినిపించవచ్చు. లేని పక్షంలో అసమ్మతివాదులు ఇతర పార్టీల వైపు తొ ంగి చూసే అవకాశాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ఒక వైపు కాంగ్రెస్ మరో వైపు బిఆర్ఎస్ అత్యంత జాగ్రత్త పడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరఖాస్తులు చేసుకున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు కొండేటి మల్లయ్య, వేదాసు వెంకయ్య, పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి, తండు శ్రీనివాస్‌యాదవ్, సాముల శివారెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కొసిరెడ్డి నారాయణరెడ్డి, పోత్నక్ ప్రమోద్‌కుమార్, చెవిటి వెంకన్నయాదవ్, అద్దంకి దయాకర్, అనపర్తి జ్ఞానసుందర్ తదితరులు ధరఖాస్తులు చేసిన వారిలో ఉన్నారు. వీరితో పాటు మరికొందరు టిక్కెట్లను ఆశిస్తున్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి టిక్కెట్‌కు ధరఖాస్తు చేయకుండా ఎన్నికల బరి నుండి నిష్క్రమించిన సంగతి తెలిసిందే. ఆయన తన ఇరువురు కుమారులకు మిర్యాలగూడ, నాగార్జునసాగర్‌ల నుండి టిక్కెట్లు ఇప్పి ంచేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాత్రం ఎప్పటి నుండో కోదాడలో 50 వేల మెజార్టీతో కాంగ్రెస్ గెలుస్తుందని చెబుతున్న సంగతి బహిరంగ రహస్యం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాత్రం నల్లగొండ సీటు బిసిలకు కేటాయించినా తనకు ఎలాంటి అభ్యంతరం లేదని సహకరిస్తానని కొన్ని సందర్భాల్లో పార్టీ కోసం త్యాగం చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు. అంతే కాకుండా జరగబోయే ఎన్నికల్లో వామపక్షాలతో పొత్తు పెట్టుకునే విషయంలో ఆచితూచి వ్యవహరించాలనే నిర్ణయానికి స్క్రీనింగ్ కమిటీ వచ్చింది. పొత్తులు ఏ మేరకు కలిసొస్తాయో అన్ని కోణాల్లో పరిశీలించిన మీదటే పొత్తు ఖరారు చేయనున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్ ఎంత తొందరగా టిక్కెట్లను ఖరారు చేస్తే అంత మంచిదని ఆ తరువాత విభేధాలు వచ్చినా సమసిపోయేలా చర్యలు తీసుకోవచ్చని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. జాబితా ప్రకటనకై ఆశావహులు ఎదురుచూస్తున్నారు. టిక్కెట్లు ఖరారు కాగానే ఎన్నికల కదన రంగంలోకి దూకి ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

## రాబోయే సాధారణ ఎన్నికల అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

### (మొదటి పేజీ తరువాయి..)

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ విభాగాలకు నియమించబడిన నోడల్ అధికారులతో ఆయన మాట్లాడుతూ .. రాబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అన్ని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన పొందాలని సూచించారు. ఇక నుండి ప్రతి వారం ఒక రోజు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించడం జరుగుతుందని, షెడ్యూల్ ప్రకటన అనంతరం రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. నోడల్ అధికారులు తరుచూ వెబ్‌సైట్ సెర్చ్ చేస్తుండాలని, అప్ డేట్స్‌ను పరిశీలిస్తుండాలని తెలిపారు.

-ఎన్నికల నోడల్ అధికారుల నియామకం

జిల్లా కలెక్టర్ రాబోయే సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా అధికారులను ఎన్నికల నోడల్ అధికారులుగా నాయమించారు. ఇవిఎం మేనేజిమెంట్ నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా డీఈవో కే.నారాయణరెడ్డి, మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా జిల్లా, హ్యాండ్‌లూమ్స్ అధికారి కే.విద్యాసాగర్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్, కంప్లయింట్స్ రిడ్రెసల్, ఓటర్ హెల్ప్‌లైన్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారిగా సీపీవో భూక్యా మాన్యానాయక్, ఆర్టీవో సుదర్శన్‌రెడ్డి, కంప్యూటరైజేషన్ సైబర్ సెక్యూరిటీ, ఐటీ నోడల్ అధికారిగా జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి



కే.రాధాకృష్ణ, స్వీప్ నోడల్ అధికారిగా మున్సిపల్ కమీషనర్ బీ.నాగిరెడ్డి, లా అండ్ ఆర్డర్ సెక్యూరిటీ ప్లాన్ నోడల్ అధికారిగా అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎస్.వెంకటరెడ్డి, ఎంసీసీ నోడల్ అధికారిగా డీపీవో సునంద, ఎక్స్పెండీచర్ నోడల్ అధికారిగా జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు, బ్యాలెట్ పేపర్ పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్ నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఏ.శేఖర్‌రెడ్డి, ఎంసీఎంసీ నోడల్ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ.శేఖర్‌రెడ్డి, ఎంసీఎంసీ నోడల్ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పీ.వెంకటేశ్వరరావు, అబ్జర్వర్స్ నోడల్ అధికారిగా డీఎస్‌వో శ్రీనివాసరెడ్డి, దివ్యాంగుల నోడల్ అధికారిగా జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, స్ట్రాంగ్ రూమ్స్ కౌంటింగ్ సెంటర్స్ నోడల్ అధికారిగా జిల్లా యువజన అధికారి కే.దనుంజనేయులు, మెడికల్ నోడల్ అధికారిగా జిల్లా యువజన అధికారి కే.ధనంజనేయులు, మెడికల్ నోడల్ అధికారిగా జిల్లా వైద్య అధికారి డా.మల్లిఖార్జునరావు, ఫైర్ సేఫ్టీ నోడల్ అధికారిగా జిల్లా ఫైర్ ఆఫీసర్ పీ.జయకృష్ణ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, జిల్లా నోడల్ అధికారులు, భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాల వారి సమీక్షా సమావేశాలు బిజెపికి కలిసొస్తాయా!

పార్టీ గ్రాఫ్ పెరిగి కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయి అధికార పార్టీని ఢీ అంటే ఢీ కొట్టింది. ఒకానొక దశలో బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీకి మధ్యనే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి అని పరిస్థితులు ఏర్పడ్డాయి. పార్టీ నాయకత్వం మార్గ నేపథ్యంలో సీనియర్ నాయకుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేసిన పార్టీ శ్రేణుల్లో అప్పటి జోష్ కనిపించడం లేదు. తెలంగాణలో అధికారం చేపట్టాలని ఆ పార్టీ జాతీయ నాయకులు పలుసార్లు రాష్ట్రంలో సభలు సమావేశాలు నిర్వహించి, దిశా దశ నిర్దేశించిన పార్టీ నాయకుల్లో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయి. తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేయాలని తపన ఆ పార్టీ జాతీయ నాయకత్వానికి స్పష్టంగా ఉన్నట్లు కనిపించిన స్థానిక నాయకత్వానికి మాత్రం అధికారంలోకి వచ్చేది అనుమానమే అని నిరాశ నిస్పృహాలతోనే పనిచేస్తుంది తప్ప దృఢ సంకల్పంతో చేయడం లేదని ఆ పార్టీలోని నాయకులు చర్చిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల వారీగా పార్టీ సమీక్ష సమావేశాలు నిర్వేహించడానికి జాతీయ నాయకత్వం జిల్లాకు ఇద్దరు చొప్పున తెలంగాణలో అన్ని జిల్లాలకు తరలివెళ్లారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు తరుణ్‌సింగ్ విచ్చేసి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. జిల్లాల వారిగా జరిగే సభలకు రాష్ట్ర ముఖ్య నాయకులు వెళ్తున్నారు. నల్గొండ సభకు ఈటల రాజేందర్ రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సమీక్ష సమావేశాల్లో పార్టీ ప్రణాళిక పలు అంశాలపై ఆ పార్టీ నేతలతో ముఖ్య నాయకులు చర్చలు జరుపుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీజేపీ ఏ విధమైన కృషి చేసిందిన విషయాన్ని కార్యకర్తలకు వివరించి, తద్వారా ప్రజలోకి తీసుకువెళ్లాలని, బూత్ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి ఓట్లు రాబట్టుకునే విధంగా కార్యకర్తలు పని చేయాలని పార్టీ నేతలు క్యాడర్‌కు ముఖ్య నాయకులకు వివరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తున్న విధానాన్ని వివరించాలని రజాకార్ల వారసులైన ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకున్న కేసీఆర్ ద్వారా తెలంగాణ అన్యాయం జరుగుతుంది తప్ప న్యాయం జరగదని ప్రజలకు వివరించాలని కార్యకర్తలను ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలే తమను గెలిపిస్తాయని నమ్మకంతో బీజేపీ నాయకత్వం రాష్ట్రంలో పావులు కదుపుతుంది.

## ఓటర్ నమోదు పై పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపెయిన్

ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో ఓటర్ నమోదు కార్యక్రమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంనిర్వహించారు. ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ చాంబర్‌లో ఓటర్ నమోదు కార్యక్రమాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2,3 తేదిలలో ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా బిఎల్‌ఓలు పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉంటారని, ఓటర్ జాబితా లో నమోదు కాని 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ఓటర్లను నిర్ణీత ఫారంల ద్వారా ఓటర్‌గా నమోదు చేయనున్నట్లు స్పెషల్ క్యాంపెయిన్ గురించి విస్తృత ప్రచారం గావించాలని తెలిపారు. ప్రతి బుధవారం నియోజకవర్గస్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2023 కార్యక్రమంలో భాగంగా 2023 అక్టోబర్ 1వ తేదిన అర్హత తేదిగా ఈనెల 21న ముసాయిదా ఓటర్ జాబితా ప్రకటించినట్లు తెలిపారు. ఈనెల 21నుండి సెప్టెంబర్ 19వ తేది వరకుముసాయిదా ఓటర్ జాబితా పైఅభ్యంతరాలు స్వీకరించి 2023 సెప్టెంబర్ 28వ తేదిలోగా వివరాల చేసి పరిష్కరించనున్నట్లు తెలిపారు.ముసాయిదా జాబితా ప్రకారం జిల్లాలో 13,84,525 మంది ఓటర్లు ఉండగా పురుషులు 690072,మహిళలు 694335,ట్రాన్స్ జెండర్‌లు 18 మంది ఉన్నారని తెలిపారు. సర్వీస్ ఓటర్లు 543 మందికాగా పురుషులు 520 మంది మహిళలు 23 మంది ఉన్నట్లు తెలిపారు. ఆగస్టు 26,27 తేదీలలో నిర్వహించిన ప్రత్యేక క్యాం పెయిన్‌లో ఫారం 6,7,8 ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులపై 5823 దరఖాస్తులు అందాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రాజకీయపార్టీల ప్రతినిధులు బక్క పిచ్చయ్య (టిఆర్ ఎస్),పోతేపాక లింగస్వామి (బిజెపి),శంకర్ నాయక్(కాంగ్రెస్), నర్సిరెడ్డి (సిపిఐ(యం), యాదగిరి (బిఎస్పి),కుతు బుద్దీన్ (ఏఐయంఐయం), మల్లికార్జున్ (టిడిపి),కార్యాలయ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి,ఎన్నికల డి.టి.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ బ్యాంకుల ద్వారా లక్ష రూపాయల రుణమాఫీ

మండలంలోని ఎస్‌బిఐ, ఏపిజివిబి మరియు డిసిసిబి బ్యాంకు శాఖలను సందర్శించి రుణమాఫీ పైబ్యాంక్ అధికారులు మరియు రైతులతో సంప్రదించి రైతులకు రుణమాఫీ లబ్ధి చేకూరే విధంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.మల్లేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఏ లింగయ్య, వి. నాగరాజు, బ్యాంక్ మేనేజర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు ఎలక్షన్లు వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారుః ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30ః*

కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎలక్షన్లే వచ్చినప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుర్రంపోడు మండలంలోని పిట్టలగూడెం, నిడమనూరు మండలంలోని వెంకటాపురం, పెద్దవూర మండలంలోని చింతపల్లి, కెకెతండా , ఎర్రగుంట తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే నోముల భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఅర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి వివిధ పార్టీల కార్యకర్తలు బీఅర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, జటావత్ రవి నాయక్, కర్ణ బ్రహ్మారెడ్డి, సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, భారతి కొండలు, కిషన నాయక్, సురేందర్, వైస్ ఎంపీపీ ధనుంజయ్ ముత్యాలు, చంద్రశేఖర్‌రావు,



చక్రవర్తి, నర్సింహా, యాదయ్య, వేణుగోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, మల్లయ్య, శంకర్‌నాయక్, రమేష్, లింగయ్య, జంగయ్య, అశోక్, కనకయ్య, రమేష్, అమరేందర్‌రెడ్డి, హరికృష్ణ, అనిల్, శివ, శ్రీశైలం, నాగరాజు, సత్యనారాయణ, చిరంజీవి, రాజు, శివ, నాగరాజు, వినోద్, ప్రవీణ్, శంకరయ్య, రమేష్, రాములు, వెంకన్న, రాంబాబు, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్స్ అయాలను రెగ్యులర్ చేయాలిః సీఐటీయు

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30ః*



అంగన్‌వాడీ టీచర్స్, అయాలను రెగ్యులర్ చేయాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. బుధవారం అంగన్‌వాడీ టీచర్లు, అయాలు నిరవధిక సమ్మెలోకి దిగడానికి ఐసీడీఎస్ పెద్దవూర ప్రాజెక్టు ఏసీడీపీవో సువర్ణకు సమ్మె నోటీస్‌లను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, అయాలు సేవలు మరువలేనివని, శిశు మరణాలు తగ్గించడంలో వారి పాత్ర కీలకంగా ఉందన్నారు. కానీ వీరికి వేతనం చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నాయని అవేదన వ్యక్తంగా చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్ డ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెప్టెంబర్ 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాజ్యలక్ష్మి, అచ్చమ్మ, అండాలు, వజ్రమ్మ, పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మర్రి జనార్ధర్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలిః యువజన కాంగ్రెస్


*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30ః*



నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ తెలిపారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి పిలుపు మేరకు యువజన కాంగ్రెస్ అధ్వర్యంలో జనార్ధన రెడ్డిపై చర్యలు తీసుకోవాలని హాలియా ఎస్.ఐ.కి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని, జనార్ధర్‌రెడ్డిపైకేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నారగజాయాదవ్, సల్ల హనుమంతరెడ్డి, కూరాకుల శ్రీనివాస్, వసంత్‌కుమార్, మేకల శ్రీకాంత్, నకిరేకంటి సైదులు, సురభి హరిబాబు, రాజశేఖర్, బాలకృష్ణ, ప్రకాష్‌రెడ్డి, చింటూ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్


*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 30ః*



హాలియా మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన అకుల సైదులు మృతి చెందడంతో బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం కుటుంబ సభ్యులు అకుల నరేష్‌కు 10వేల రూపాయల అర్థిక సహాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో చనిపోయి అర్థికంగా ఇబ్బంది ఉన్న నిరుపేద కుటుంబా నికి బుసిరెడ్డి పండేషన్ ఎల్లప్పుడు అర్థిక సహాయం అందజేస్తూ అన్న దానం చేయడానికి కూడా సిద్దంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శాగం శ్రావణ్‌కుమార్‌రెడ్డిన్న, ప్రభావతి సంజీవరెడ్డిరె, జనార్ధన్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, వీవీఎస్ ప్రసాద్, మెండే అనిల్ కుమార్ యాదవ్, సంతోష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మేకల సతీష్, వాడపల్లి శ్రీను, బ్రహ్మాచారి, అనుముల కోటేష్, ఇస్త్రం లింగస్వామి, రమేష్‌చారి, భాస్కర్‌రెడ్డి, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువు కోసం ఆర్ధిక సహాయం అందజేత

*చిట్యాల, ఆగస్టు 30 ప్రభాతవార్త*



చిట్యాల మున్సిపాలిటీలోని నిరుపేద కుటుంబానికి చెందిన ముశం జయకిషన్ ఉన్నత చదువు కొనసాగించడం కోసం ఆర్థికంగా భాదపడుతున్నాడని తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు నగదును విద్యార్థికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గుండెబోయిన సైదులు, ఎడ్ల శ్రీశైలం, కసిరెడ్డి రాజు, ఎస్‌కె అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 50 వేలు విరాళం

*నడిగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కళ్యాణ మండపం నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి రూ. 50,016 విరాళం ప్రకటించారు. సూర్యాపేటకు చెందిన పోల ప్రదీప్‌కుమార్ – రమ్య దంపతులు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. కళ్యాణ మండప నిర్మాణానికి, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు గుప్తా, సభ్యులు వందనపు సూర్యప్రకాష్‌రావు, కొండా దుర్గారావు, జెల్లా గణేశ్వరరావు దాతలను అభినందించారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

*నడిగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త*

మండలంలోని వేణుగోపాలపురం నుండి క్రాస్‌రోడ్డు వరకు రహదారి అధ్వాన్నంగా తయారైనందున మరమ్మత్తులు జరిపించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. రెండు కిలోమీటర్ల బిటి రోడ్డు గుంతలు పడి అధ్వాన్నంగా తయారైందన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ద్విచక్రవాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యం ఈ రహదారి గుండా కరివిరాల, కేశవాపురం, నారాయణపురం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తున్నందున రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ప్రయాణీకులు అవస్థలు పడక తప్పడం లేదన్నారు. అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన కొరవడిందన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి రోడ్డు మరమ్మత్తులు జరిపించాలని శ్రీనివాస్ కోరారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*దేవరకొండ.30ఆగస్టు,ప్రభాతవార్త:*



దేవరకొండ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డు ఎంకెఆర్ కళాశాల కామన వద్ద బుధవారం స్కూల్ బస్ బైక్‌ను ఢీ కొట్టడంతో,బైక్‌పై ప్రయాణిస్తున్నవారికి గాయాలు కాయాలతో ఉన్నవారిని అటునుండి తన పర్యటనకు వెళుతున్న దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆగి వెంటనే పోలీస్ వాహనంలో క్షతగాత్రులను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి పంపించి ఎమ్మెల్యే తన మానవత్వం చాటుకున్నారు. అంతేకాకుండా డాక్టర్‌లతో మాట్లాడి వెంటనే చికిత్స అందించాలని కోరారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

నల్లగొండ అసెంబ్లీ స్థానం బిసిలకు కేటాయిస్తామని ప్రకటన చేసిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటానికి బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో కాంగ్రెస్ బిసి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని బిసిలకు ఇప్పించి గెలిచే విధంగా ప్రచారం చేసి సోనియాగాంధీకి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని బహుమానంగా ఇవ్వాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి త్యాగాన్ని బిసిలు ఎపుడు మరిచిపోరని వారికి నల్లగొండ అసెంబ్లీ స్థానాన్ని తా్యగం చేసినందుకు బిసిలు ఎల్లపుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల విజయ్‌కుమార్, సోమరాజు, కారింగ్‌నరేష్‌గౌడ్, నాగరాజు, కర్నాటి రాజు, జక్కల మహేందర్ యాదవ్, మాంద్ర యాదగిరియాదవ్, పగిళ్ల మహేష్, మండల పృధ్వీ రాజ్ రాము,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణను ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌దే

**మునగాల, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**

తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిన ఘతన సీఎం కెసిఆర్‌కు దక్కిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్నెస్పీ కెనాల్‌పై సంపద వనాల కార్యక్రమంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత హరితహారం అనే మహోన్నత కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక దృష్టితో తెలంగాణలో అటవీ శాతం, గ్రీనరీ శాతం గణనీయంగా పెరిగిందని, తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చని రాష్ట్రంగా మార్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో కూడా ఎంతో గొప్పగా అభివృద్ధిని సాధించిందన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం ఎదగడం గర్వకారణమన్నారు. ప్రపంచం లోనే ఎక్కడా లేని విధంగా సీఎం కెసిఆర్ హరితహారం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాలు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు రాఖీ పండుగ సందర్భంగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకరి అజయ్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు, గ్రామశాఖ అధ్యక్షుడు ఉదుం కృష్ణ, నాయకులు యుగంధర్‌రెడ్డి, ఎలిపి రామయ్య, గౌని శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, నాగబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**మునగాల, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**

ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెంటర్‌లో 22 మంది ఆశా వర్కర్లు సిఐటియు సంఘంలో చేరారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో 18 స వత్సరాల నుండి పని చేస్తున్నారన్నారు. కరోనా సమయ ంలో వ్యాధి నివారణలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారన్నారు. పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశాలకు నేటికీ కనీస వేతనం నిర్ణయించకపోవడంతో ఆశా వర్కర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఆశా వర్కర్లకు ఆదివారం, పండుగ సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జంగంపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి, సుధారాణి, నాగమణి, రమణ, అరుణ, భారతి, మేరమ్మ, నాగమణి, షఫీ, ఉష తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ మండలం జనరల్ బాడీ మరియు నూతన మండల కమిటీ ఎన్నిక

**కేతేపల్లి, ఆగస్టు 30, (ప్రభాతవార్త) :**

కేతేపల్లి మండలంలోని స్థానిక జ్యోతి ఫంక్షన్‌హాల్ యందు జరిగినటువంటి మండల తెలుగు దేశం పార్టీ జనరల్ బాడీ సమావేశం మరియు నూతన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజక వర్గ ఇంచార్జి యాతకుల అంజయ్య హాజరై నూతన మండలకమిటిని అందరి అభిప్రాయాలను స్వీకరించి ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయటంలో భాగంగానే ఈ కార్యక్రమం అని త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవసరమైతే అన్ని స్థానాలకు పోటీ చేసే పరిస్థితి ఉన్నదని అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలంగాణలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కల్లముందు కనిపిస్తుందని, ఈరాష్ట్రంలో మాది కింగ్ మేకర్‌పాత్రని వారన్నారు. కేతేపల్లి మండల కమిటిని ఎన్నిక జరిగినది. గతంలో అధ్యక్షులుగా ఉన్నటువంటి కిన్నెరరాములు అనారోగ్యంతో బాధపడు తున్నందున వారిస్థానంలో గతంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసినటువంటి కొండ కిందిగూడెం గ్రామం దోనాల వెంకట్‌రెడ్డిని కేతేపల్లి మండల అధ్యక్షులుగా నియమించనైనది. ప్రధాన కార్యదర్శిగా గుండాల వెంకన్న, మండల ఉపాధ్యక్షులుగా బాదిని భిక్షంగౌడ్, కార్యదర్శిగా వల్లపు నరేష్‌ని నియమించనైనది. ఈ కార్య క్రమంలో పాల్గొన్నటువంటి నాయకులు తెలుగు దేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కమిటి అధికారప్రతినిధి నక్కరామ్ భనేష్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దొమ్మాటి సైదులు శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన వారిచేతప్రమాణ స్వీకారం చేయించి వారికి నియామక పత్రాలను అందజేసి వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది.



## బిఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు

**అనంతగిరి, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**

బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఛలో సూర్యాపేట కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తరలివెళ్తున్న బిఎస్పీ నాయకులు, కార్యకర్తలను బుధవారం మండల పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేశారు. కొంత మంది నాయకులను తెల్లవారుజామునే ఇంటి వద్దకు వచ్చి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పలువురు బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు. అరెస్టు చేసిన వారిలో బిఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యరసాని కృష్ణ యాదవ్, చిన్నం ఐర్మియ, వెంపటి నాగమణి, నూకల గోపాలస్వామి యాదవ్ తదితరులు పాల్గొనా న్నరు.



## పౌర హక్కుల దినోత్సవం

**నడిగూడెం, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపీవో లింగారెడ్డి ఈ కార్య క్రమ ఉద్దేశ్యాన్ని తెలియజేశారు. పౌర హక్కులను వినియోగించుకున్నప్పుడే అభివృద్ధి సాధించవచ్చన్నారు. హక్కుల విషయంలో ఎలాంటి తారత మ్యాలు లేవని, కులాలు, మతాలకతీతంగా హక్కులను వినియోగించు కోవచ్చన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కుల వివక్షత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఎపీఎం రామలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాలరావు, ఆర్‌ఐ గోపాలకృష్ణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## శ్రీరంగాపురంలో గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం

**కోదాడ రూరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**



పురపాలక సంఘం పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో ఈ నెల 31న జరగబోయే బొడ్రాయి పునఃప్రతిష్ట, గ్రామ దేవతల విగ్రహాలకు మహిళలు పెద్ద ఎత్తున నీళ్ల బిందెలతో తరలివచ్చి జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అర్చకుల మంత్రోశ్చ వాల మధ్య గ్రామంలోని యాగశాల వద్ద జలాభిషేకం నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మన గ్రామంలో గురువారం నిర్వహించే బొడ్రాయి, గ్రామదేవతల పునఃప్రతిష్టకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని, బొడ్రాయి జాతర విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, కందుల చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ వనపర్తి సోమమ్మ, పిచ్చయ్య, బొడ్రాయి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బదిలీలు, పదోన్నతుల పట్ల హర్షం

**కోదాడ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**

సుదీర్ఘ కాలంగా బదిలీలు, పదోన్నతులపై ఉన్న స్టేను హైకోర్టు ఎత్తి వేయడం పట్ల రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఎనిమిదేళ్లుగా ప్రమోషన్లు, ఐదేళ్లుగా బదిలీలు లేక తీవ్ర అసంతృప్తికి గురి అయిన ఉపాధ్యాయులకు హైకోర్టు తీర్పు ఉపశమనం కల్పించిందన్నారు. తక్షణమే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రకటించి అమలు చేయాలని, అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విధంగా ప్రమోషన్లలో 5 వేల పిఎస్ హెచ్‌ఎం పోస్టులను కూడా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పిఎసిఎస్‌ల ద్వారా యూరియాను సరఫరా చేయాలి

**కోదాడ టౌన్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)**



యూరియాతో కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ పేర్కొన్నారు. ప్రభుత్వం పిఎసిఎస్‌ల ద్వారా యూరియా సరిపడా సరఫరా చేయకపోవడంతో ఇదే అదునుగా భావించిన ఫర్టిలైజర్ దుకాణ దారులు కృత్రిమ కొరత సృష్టించి రూ. 260కు అమ్మవలసిన బస్తా యూరియాను రూ. 320 నుండి 350 వరకు రైతులకు అధిక ధరలకు విక్రయిసు_న్న డీలర్లపై చర్యలు తీసుకోవడంలో వ్యవసాయాధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్నారు. వెంటనే పిఎసిఎస్‌ల ద్వారా యూరియాను సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో వరి పంట వేయనిచోట ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుటకు రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందించాలన్నారు. అదే విధంగా సాగర్ ఎడమ కాలువ నుండి నీటిని వదిలి ఆయకట్టులోని చెరువులను నింపాలన్నారు. వ్యవసాయ రంగాన్నిఉపాధి హామీ పథకం ద్వారా అనుసంధానం చేసి పనులు కల్పించాలన్నారు.

# అర్హులైన వారందరికి బీసీ బంధు అందించాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :
ఆత్మకూరు(ఎం) మండలంలో బీసీ కులవృత్తులకు బీసీ బంధు పథకం మండలంలో పక్కదారి పట్టిందని భాజపా మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి ఆరోపించారు. అధికార పార్టీ నేతలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సూచించిన వారికే ఇష్టానుసారంగా ఇచ్చారని అన్నారు. మండలంలో చెక్కుల పంపిణీ నుండే కారు కలవరం మొదలైందన్నారు. ఇప్పటి వరకు అందించిన బీసీ ఆర్థిక సహాయం చెక్కులు మొత్తం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే రావడం, అది కూడా ఒక్కో గ్రామానికి రెండు, మూడే రావడం, ధరఖాస్తు చేసుకున్న అర్హుల కంటే బీఆర్ఎస్ నేతలకే ఎక్కువ అని అన్నారు. బీసీల్లో ఏ ఆధారం లేకుండా కేవలం రెక్కల కష్టం మీద బ్రతికే పేదలను విస్మరించి పార్టీ నాయకులకు ఆర్థిక సహాయం అందివ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీసీ బంధులో చెక్కులు అందుకున్న వారంతా బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యులు కావడంతో గ్రామ స్థాయి నుండి జిల్లా వరకు ప్రస్తుతం వారే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, రాఘవపురం గ్రామస్తులు నర్సిరెడ్డి, తిరుమలేష్, మహేష్, శంకరయ్య తదితరులు పాల్గొనగా బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, వంగాల శ్రవన్‌కుమార్, మరుపాక మధు, మరుపాక వెంకటేష్, మరుపాక స్వామి, గుండు అరుణ్‌కుమార్, బంటు తిరుమలేష్, సోమ జానరెడ్డి, దాసరి మల్లారెడ్డి, సుధగాని శంకరయ్య, కూరెళ్ల మహేష్, మరుపాక మత్యగిరి, కూరెళ్ల తులసిదాస్, తోలుపునూరి ఉదయ్‌కిరణ్, మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని మొరిపిరాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారి ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ప్రశాంత్‌కు 9 సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. తండ్రి మరణంతో కుమారుడు అనాధ కావడంతో మొరిపిరాల గ్రామానికి చెందిన యూత్ సభ్యులందరూ కలిసి వారి కుటుంబానికి అండగా ఉండాలనే ఆలోచనతో గ్రామ అభివృద్ధి గ్రూప్ ద్వారా రూ.37వేలు సేకరించి వారి కుమారుడు పేరున ఫిక్స్‌డ్ చేసి బాండ్ చేశారు. ఈ సందర్భంగా మిత్ర మండలి యువజన అధ్యక్షులు ముద్దసాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. ఈ సహాయానికి సహకరించిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ .. ముందు ముందు ఇలాంటి మంచి కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని, అందరిక సహకారం ఎల్లప్పుడు ఇలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంజాల స్వామిగౌడ్, గ్రామ యూత్ సభ్యులు ఇంద్రాపెల్లి మహేష్, ముప్పిడి స్వామి, దేవల్ల శ్రీధర్, శిలోజు సత్యనారాయణ, ముప్పిడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## టివిఎస్ మోపెడ్‌ను ఢీ కొట్టిన కారు .. వ్యక్తి మృతి

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త
నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని నేతాజీనగర్‌కు చెందిన షేక్ అలీసైదా (65) మృతిచెందినట్లు నేరేడచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం షేక్ అలీసైదా టివిఎస్ మోపెడ్‌పై తన గృహానికి వెలుతుండగా హుజూర్‌నగర్ నుండి మిర్యాలగూడ వెళుతున్న కారు వెనుక నుండి ఢీ కొట్టడంతో అలీసైదాకు తీవ్ర గాయాలయా ్యయి. గాయపడిన సైదాను 108 వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలోనే తుదిశ్వాస విడిచినట్లు తెలిపారు. ప్రమాదానికి కారకులైన ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన కారుడ్రైవర్ జునైద్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

## దైవభక్తి దేశభక్తి రెండు కళ్లు

నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త
దైవభక్తి దేశభక్తి రెండు కళ్లని ఆర్ఎస్ఎస్ సహ క్షేత్ర ప్రచార శ్రీరామ్ భరత్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం సాయంత్రం నేరేడుచర్లలోని సరస్వతి శిశుమందిర్ ఆవరణలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్ ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దైవభక్తి స్వార్ధంతో పొందాలని చూస్తుందని దేశభక్తి ఇవ్వాలని చూస్తుందని అన్నారు. కళ్లు మూసుకుంటే దైవం కనపడాలని, కళ్లు తెరిస్తే దేశం కనపడాలన్నారు. సంక్రాంతి పండుగ తర్వా అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని అదేరోజు దేశంలోని 6 లక్షల గ్రామాలలోశ్రీరాముని సంకీర్తనలు నిర్వహించాలన్నారు. 40రోజుల్లో 4.50లక్షల గ్రామాల నుండి 10కోట్ల మందితో 3వేల కోట్ల రూపాయలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి బ్యాంకులలో జమ కావడం ప్రపంచంలో చరిత్ర సృష్టించింది అన్నారు. అయోధ్య ప్రపంచానికి ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందుతుందని పేర్కొన్నారు. చైనా, రష్యాలలాగా ఇతర దేశాలతో యుద్ధం చేయలేదని భారతదేశం ప్రపంచమంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటుందన్నారు. అనంతరం చంద్రయాన్ 3లో పాల్గొన్న గరిడేపల్లికి చెందిన సుష్మ తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారవేత్త, నాయకుడు కొణతం కృష్ణరెడ్డి, జిల్లా సంఘ సంచాలకులు అంకతి అప్పయ్య, సరస్వతి శిశుమందిర్ ఇంఛార్జ్ మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, విభాగ్ అధికారులు సత్యనారాయణ, మధు, శ్రీనివాస్, భరద్వాజ్, ఆర్ఎస్ఎస్ సభ్యులు తాటికొండ శ్రీనివాస్‌రెడ్డి, పగిడిమర్రి వాసు, సతీష్, ఉపేందర్, గెల్లి శ్రీను, వీరవల్లి కోటేశ్వరరావు, మాశెట్టి మోహన్, వెంకటేశ్వర్లు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చల్లూరులో గొంగిడి ఫౌండేషన్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో గొంగిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాషగూడెంకు చెందిన హైదర్ సాహెబ్ మనమరాలుకి తల్లిద ండ్రులు లేకపోవడంతో పెండ్లికి ఆర్థిక సహాయంగా రూ.2వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సామల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కూతురు నర్సింలు, కాకారం తిరుపతిరెడ్డి, షేక్ బికారి, తుకారంలు అందజేశారు.



## రాజాపేటలో ప్రధాని మోడీకి పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:



మండల కేంద్రంలో రాజాపేట శక్తి కేంద్రం ఇంచార్జ్ చర్మల్‌పల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం నరేంద్ర మోడీ రక్షాబంధన్ కానుకగా దేశవ్యాప్తంగా మహిళలకు గ్యాస్ సిలిండర్‌పై రూ.200, ఉజ్వల గ్యాస్‌పై రూ.400 తగ్గించడం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని మహిళలు కొనియాడుతూ, సంతోషంగా కృతజ్ఞతలు చెబుతూ ప్రధానమంత్రిన నరేంద్ర మోడీ చిత్రపటానికి మహాత్మాగాంధీ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి పాల సంఘం చైర్మన్ గాండ్ల నర్సింగరావు, రాజాపేట బూత్ అధ్యక్షులు చిగుళ్ల బీరప్ప, యువ మోర్చా నాయకులు కోయ మధు, పెంట వెంకటేష్, కిసాన్ మోర్చా నాయకులు రేగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బూతు ఏజెంట్ల శిక్షణ అవగాహన కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో బుధవారం జరిగిన బూతు ఏజెంట్ శిక్షణ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథులు గుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, ధనవత్ శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య, బసవరాజు గౌడ్, చిమ్మి సత్యనారాయణ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చల్లూర్ చిన్న పోచయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంజ నరేష్, కటకం గణేష్, కటకం శివ, అన్ని పార్టీల గ్రామ శాఖ అధ్యక్షులు, అన్ని పార్టీల గ్రామ యూత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల ఎల్‌వోసీ చెక్కుల అందజేత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యురాలు సహకారంతో యాదగిరిగుట్టకు చెందిన వడ్లకొండ భారతమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా హైద్రాబాద్‌లోని నిమ్స్ హస్పిటల్‌లో చికిత్స కోసం రూ.2లక్షల ఎల్‌వోసీకు ధరఖాస్తు చేసుకోగా .. చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడుతూ .. కేసిఆర్ ప్రభుత్వం పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల జడ్పీటీసీ తోటకూరి అనురాధ, చొల్లేరు సర్పంచ్, తోటకూరి బీరయ్య, మాజీ మార్కెట్ రవీందర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ, ప్రభాతవార్త :



బిజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు రాఖీ పౌర్ణమి కానుక మా గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పిజీ గ్యాస్ సిలిండర్ ధరలో రూ.200ల తగ్గింపు, ఉజ్వల స్కీంలో పొందిన మహిళలకు రూ.400లు తగ్గించిన శుభ సందర్భంగా బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, మైసొల్ల మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్, బొల్ల సుదర్శన్, డోగివర్తి సంతోష్, మారోజు అనిల్‌కుమార్, దయ్యాల వెంకటేష్, పోలు నాగయ్య, మాటూరి కిట్టు, సంకబుడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మకూరు మండలంనకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116ల చొప్పున 36 మందికి రూ.36,04,176లు మంజూరుకాగా ఆ చెక్కులను బుధవారం తహసీల్దార్ ఆడెపు అండాలు సమక్షంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డిల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ చిప్పలపల్లి యాదగిరి, ఏఎస్ఐ జయంత్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీస చందర్, కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మాధ సత్తయ్య, లబ్దిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి బీర్ల ఐలయ్య సాయం

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం పాముకుంట గ్రామ నివాసి మాచర్ల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం ఆ కుటుంబానికి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగ నరేష్, బత్తిని పాండు, విట్టల్ నాయక్, రంగ పాండు, రాంజీ నాయక్, మాచర్ల శ్రీను, మాచర్ల రాములు, రంగ లక్ష్మయ్య, చెక్కల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు తెలంగాణకు మంచి ఆదరణ

## పిఆర్‌టియుటిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్

*కట్టంగూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త*

తెలంగాణలో ఉపాధ్యాయ సంఘమైన పిఆర్‌యుటి తెలంగాణకు ఉపాధ్యాయుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారెడ్డి అంజిరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో వారు పిఆర్‌టియు తెలంగాణ సభ్యత్వ నమోదులో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిది ఏళ్లుగా బదిలీలు,ప్రమోషన్లు, ఐఆర్ వంటి సమస్యలతో పాటు ఏ రకమైన ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలు సాధించబడలేదన్నారు. పిఆర్‌టియు తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో నైనా పెండింగ్‌లో వున్న సమస్యలను కచ్చితంగా సాధించాలని కోరారు. ప్రస్తుతం పెండింగ్‌లోవున్న సమస్యలను కేవలం పిఆర్‌టియు తెలంగాణ సంఘం మాత్రమే సాధిస్తుందన్నారు. అందుకు మీరంతా సభ్యత్వం ఇచ్చి మమ్మల్ని ముందుకు నడిపించ వలసిందిగా పిలుపునిచ్చారు.



ఈసందర్భంగా మండల వ్యాప్తంగా తమకు దాదాపు రూరుశాతం సభ్యత్వం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు తెలంగాణ రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర్‌రావు, జిల్లా కమిటీ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు జనగాం వెంకన్న గౌడ్, మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు కొండ శంకర్‌గౌడ్, నారాయణ, గౌరవాధ్యక్షులు వీరూగౌడ్, మేడి శెట్టి వెంకటరమణ, ఇమ్మడి పరమేశం,కొప్పు అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

# అంతటి సైదులు మృతికి వేదాసు ఘన నివాళులు

*కట్టంగూర్,ఆగస్టు 30, ప్రభాతవార్త*

మండలకేంద్రానికి చెందిన అంతటి సైదులుగౌడ్ ఆకస్మిక మృతికి కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేదాసు శ్రీధర్ తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి సైదులు మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, టౌన్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్‌రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి స్వామి,ఎరుకల లక్ష్మీనారాయణ, వార్డ్ మెంబర్ కాపుగంటి గోపి, మాజీ వార్డు మెంబర్ గుణగంటి రాజు గౌడ్ పాల్గొన్నారు. అదేవిధంగా సైదులు మృతదేహానికి నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ,



మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు పెద్ది బాలనర్సింహగౌడ్, చిరంజీవి అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరు వెంకన్నగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను, బిఆర్ఎస్ పట్టణశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, రాచకొండ యాదయ్యగౌడ్, సోమగాని రామకృష్ణగౌడ్, కొంపెల్లి నర్సింహ, చిత్తలూరి లక్ష్మీకాంత్‌లు నివాళులర్పించారు.

# మంత్రి జానారెడ్డిపైచర్యలు తీసుకోవాలి

## ... కొర్ర రాంసింగ్ నాయక్

*దేవరకొండ.30ఆగష్టు,ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జానారెడ్డి కాంగ్రెస్ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయనపై చర్యలు తీసుకోవాలని బుధవారం స్థానిక డిఎస్పీకి వినతి పత్రం అందజేశారు. గత రెండు రోజుల క్రితం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జానారెడ్డి కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ,దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి పిలుపుమేరకు డిఎస్పీకి వినతి పత్రం అందజేసినట్లు, జానారెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ



కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జరుప్ల లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమర్ కాశీం,నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొర్ర గౌతమి, ప్రధాన కార్యదర్శులు సుజిత్‌యాదవ్, ఇంతియాజ్,రమేష్ నాయక్,పాండునాయక్, యువజన కాంగ్రెస్ నేతలు సైదులు, వెంకట్, సాయి ,రాథోడ్ సుభాష్ నాయక్; మొయిన్ , తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లోల కెసిఆర్‌ను గద్దె దింపాలి

## బిజెపి నేత గోలి ప్రభాకర్

*కట్టంగూర్,ఆగస్టు 30, ప్రభాతవార్త*

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కెసిఆర్‌ను గద్దె దించాలని బిజెపి దళితమోర్చ జిల్లా అధ్యక్షులు గోలి ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గార్లబాయిగూడెంలో దళితుల కాలనీలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా గోలి ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళిత బందు పథకం ద్వారా దళితులకు పదిలక్షల రూపాయలు ఇచ్చి వారికి ఉపాధి కల్పిస్తుందని, ఈ పథకం ఇప్పటివరకు కేవలం నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కొందరికే ఇచ్చుకుంటూ పథకం నిధులను దుర్వినియోగం చేస్తున్నారు అని ఆరోపించారు. అర్హులైన దళితులందరికి పథకం ద్వారా లబ్ది చేకూరాలని బీజేపీ ఎస్సీ మోర్చా డిమాండ్ చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఎస్సీమోర్చా నాయకులు చిన్నెని జానయ్య, శిరీషాల జనార్దన్, నర్సింహా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# బిఎస్‌పి నేతల ముందస్తు అరెస్టులు

*కట్టంగూర్,ఆగస్టు 30, ప్రభాతవార్త*



బిఎస్‌పి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు వెళ్లనున్న బిఎస్‌పి మండల నాయకులను బుధవారం తెల్లవారుజామున కట్టంగూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఎస్‌పి నాయకులు మేడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నాకు వెళ్లాలనుకున్న బిఎస్‌పి నాయకులను నాయకులను అక్రమంగా ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అరెస్టయిన వారిలో బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు మేడి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు బండారి శివ,మేడి భరత్, మేడి నాగేష్ పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# సిసిఎస్‌సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*



చందుపట్ల గ్రామంలో రెండో విడతగా జిల్లా లేబర్ డిపార్ట్‌మెంట్ ఆదేశాలనుసారం సిసిఎస్‌సి హెల్త్‌కేర్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మి వెంకన్న పాల్గొన్నారు. మొదటిసారి క్యాంపు నిర్వహించినప్పుడు లేబర్ కార్డుఉండి శాంపిల్స్ తీసుకున్న వారికి పరీక్షలకు సంబంధించిన రిపోర్ట్స్‌ను వారికి అందించిన అనంతరం ఆమె మాట్లాడుతూ లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శంకరయ్య, జిల్లా క్యాంప్ కోఆర్డినేటర్ బండారు శంకర్, జిల్లా శేఖర్, మంగినపల్లి నాగయ్య,గంట సాయిలు, డాక్టర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త*



నల్లగొండ పట్టణంలోని హైద్రాబాద్ రోడ్డులో గల ఐటి హబ్, ఎన్‌ఎల్‌బిసి కెనాల్ మధ్య ఉన్న రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. బుధవారం ఐటి హబ్, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ రెండవ వారంలో ఐటి హబ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరుగుతున్నందున ఐటి హబ్ నుండి ఉదయం సముద్రం వరకు జరుగుతున్న రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రభుత్వంతో చర్చించి రోడ్డు నిర్మాణ పనులకు రూ. 20 కోట్లు నిధులను మంజూరు చేయించారని తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ త్వరగా పూర్తి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఈ దిలీప్, ఎస్ఐ శ్రీనివాస్, రోడ్డు కాంట్రాక్టర తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎఎన్‌ఎంల సమ్మె

*నడిగూడెం, ఆగస్టు 30 ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని రెండవ ఎఎన్‌ఎంలు చేస్తున్న నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. జిల్లా కేంద్రాల్లో ఈ నెల 16న సమ్మె ప్రారంభించారు. ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందని రెండవ ఎఎన్‌ఎంలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్ రద్దు చేయకుండా సర్వీస్‌ను క్రమబద్ధీ కరించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపిస్తున్నారు. కరోనా సమయంలో అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవలందించా మంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సర్వీస్ క్రమబద్ధీకరణ విష యంలో జాప్యం చేయకుండా సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.




## మృతురాలి కుటుంబానికి నగదు అందజేత

చిట్యాల రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 7వ వార్డుకు చెందిన ఉమ్మెంతల లింగమ్మ ఇటీవల మృతి చెందింది. బుధవారం మృతురాలి నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ హాజరై లింగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, సీనియర్ నాయకులు కాటం సత్తయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు అంటి రాజు, మారగోని యాదయ్య, కర్నాటి మల్లారెడ్డి, కంచుకొమ్ముల శ్రీను, గోలి మహేష్, కూరాకుల సురేష్, చెరుకు నాగరాజు, కంచుకొమ్ముల శివ, కొప్పుల నవీన్, మేడి రాములు, గుండెపూరి చంద్రయ్య, మేడి రాజు, ఉమ్మెంతల సంగప్ప, కొలయ్య, దొండ యాదయ్య, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.



## గరం ఛాయ్ ..ఫ్రెండ్‌షిప్‌కా అడ్డా

### - దోస్తులు ఇరానీ ఛాయ్ తాగాల్సిందే

మునుగోడు ఆగస్ట్ 30 ప్రభాతవార్త

ఇరానీ చాయ్ కేవలం హైదరాబాద్‌లోనే ప్రసిద్ధి అని ఇక్కడ మాత్రమే దొరుకుతుందనేది ఒక అపోహ మాత్రమేనని మండల కేంద్రానికి చెందిన పందుల రవితేజ అనే యువకుడు ఇరానీ గరం ఛాయ్ తయారు చేస్తున్నాడు. రోజువారీ జీవనంలో తేనీరు అతి ముఖ్యమైన పానీయంగా స్వీకరించబడింది. గత నాలుగు రోజుల క్రితం మండలకేం ద్రంలో ఇరానీ ఛాయ్ ఫ్రెండ్‌షిప్‌కా అడ్డా హోటల్ స్థాపించాడు. నగరాలలో, పట్టణాలలో ఇరానీ ఛాయ్ ఒక ముఖ్య పానీయంగా మారింది. ఈ ఇరానీ ఛాయ్ సాధారణ టీ లాంటిదే తయారు చేసే విధానం, రుచి కొరకు కొన్ని మసాలాలు కలపడం, రాగి పాత్రలో తయారు చేయడం దీని ప్రత్యేకతలు. ఇరానీ ఛాయ్ కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా మునుగోడులో కూడా ప్రసిద్ధి చెందేలా ఉందని కొంతమంది అభిమానులు అంటున్నారు. దోస్తులు ఇక్కడ గరం ఛాయ్ తాగాల్సిందే. మునుగోడులో ఇరానీ గరం ఛాయ్ హోటల్ ఏర్పాటు చేయడం పట్ల పలువురు రవితేజనుఅభినందిస్తున్నారు.



## మంత్రి మహేందర్‌రెడ్డిని కలిసిన ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి

చిట్యాల రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త



రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రిగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి బుధవారం బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం మొదటి అంతస్తులోని తన కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 24న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డిని పిఏసిఎస్ చైర్మన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కక్ష సాధింపు చర్యలను మానుకోవాలి

నార్కట్‌పల్లి,ఆగస్టు 30 ప్రభాతవార్త



పార్టీలోకి వస్తే బాగుంటారు లేకపోతే బాధపడతారనే విధంగా ఒత్తిడి చేసి పార్టీ మారాక అవసరం తీరాక రాజకీయంగా ఎదుగుతున్నాడనే కేసుల పాలు చేయడం అధికార పార్టీ మంత్రి కక్ష సాధింపు చర్య అని దీనిని మానుకోకపోతే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని మండల యాదవ సంఘం నాయకులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వట్టె జానయ్యపై అక్రమ కేసులు బనాయించి జానయ్యను వారి కుటుంబ సభ్యులను ఇబ్బందుల పాలు చేయకుండా వెంటనే పెట్టిన అక్రమ కేసులన్నీ ఎత్తివేసి ఆయననున వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని లేదంటే యాదవ సామాజిక వర్గానికి చెందిన నాయకునిపై అక్రమ కేసులు పెట్టినందుకు త్వరలో బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ ప్రజల ఏకమై ఉద్యమం చేస్తారని ఛలో సూర్యాపేట పేరుతో వారి కుటుంబానికి సంఘీభావం తెలియజేసి సభను నిర్వహిస్తామని అన్నారు.సమావేశంలో మాజీ జడ్పీటీసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షులు మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షుడు మేడబోయిన నాగరాజు యాదవ్, సారెగొల్ల ఇట్టబోయిన మహేశ్ యాదవ్, జాల సైదులు యాదవ్, తెలుసునూరి నరసింహ యాదవ్, మేడబోయిన రాంబాబు యాదవ్, బద్దుల భిక్షం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదమ్మ ఆలయానికి రూ. 50 వేలు విరాళం

చిట్యాల రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో కొలువైన వడ్డెరుల కుల దైవం ఈదమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్టు చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి బుధవారం రూ. 50 వేలు విరాళాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు కంచర్ల జన్నార్దెడ్డి, సాగర్ల భిక్షం, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టెండర్ కమ్ బహిరంగ వేలం షార్ట్ నోటీసు

నార్కట్‌పల్లి,ఆగస్టు 30 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో 15.06.2023 నుండి 31.08.2023 వరకు నిలువ ఉన్న తలనీలాలు స్వాధీనపరుచుకును హక్కునకు మరియు 10.09.2023 నుండి 09.09.2024 వరకు వివిధ హెచ్-1 టెండర్ హక్కులకు సీల్డు టెండర్ కమ్ బహిరంగ వేలంను 05.09.2023 నాడు స్వామి వారి మహామండపంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు.మరిన్ని వివరాలకు సెప్టెంబర్ 2 నుండి 4 వరకు కార్యాలయ పనివేళలో సంప్రదించాలని, పూర్తి వివరాలను తెలుసుకోడానికి 9100023701, 9491000701 లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు

పెద్దవూర, ఆగస్టు 30 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 1వ తేదీ నాడు బాలురకు, సెప్టెంబర్ 2వ తేదీనాడు బాలికలకు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరుగుతాయని హెచ్ఎం శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్- 14, అండర్- 17 విభాగాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో శోభరాణి, పిఈటిలు నారాయణరెడ్డి, లచ్చయ్య, పద్మ, కిరణ్, ఝాన్సీ పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

మునగాల, ఆగస్టు 30 ప్రభాతవార్త



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులోని ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో కొమరబండ నివాసులైన షేక్ అన్వర్ పాషా, షబాన దంపతుల కుమార్తె శారియా అజ పుట్టిన రోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులు, వికలాంగుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు, మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ, బరాఖత్‌గూడెం మాజీ సర్పంచ్ నరాల రుక్మారావు, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, షేక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## పోతునూర్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు

పెద్దవూర, ఆగస్టు 30 ప్రభాతవార్త:

మండలంలోని పోతునూరు పాఠశాలలో రక్షాబంధన్ యొక్క అవశ్యకతను వివరిస్తూ విద్యార్థిని, విద్యార్థులలో సోదరభావాన్ని పెంపొందించు టకు పాఠశాల ప్రార్థన సమయంలో పిల్లలందరికి రాఖీలు కట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు సక్రునాయక్, ఉపాధ్యాయులు గోవర్ధన్, లావణ్య, వాణి, ధర్మారెడ్డి, శేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, ఆగస్టు 30 ప్రభాతవార్త



బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు సూర్యాపేటకు బయలుదేరిన బిఎస్పీ మండల అధ్యక్షుడు గ్యార శేఖర్‌ను స్థానిక పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేశారు. సూర్యాపేటలో బీసీ నాయకుడు జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించారు. వట్టె జానయ్యపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

# పంట రుణాల లక్ష్యం అందుకోవాలి

- ఉద్యాన పంట రుణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- ఉన్నత విద్యకు ఎక్కువ రుణాలు అందించాలి.జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు




**సూర్యాపేట,ఆగస్టు 30ప్రభాతవార్త :** జిల్లాలో పంట రుణాల లక్ష్యం చేరుకోవాలని బ్యాంకర్లను జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో ఏర్పాటు చేసిన డిసిసి , డి.యల్.ఆర్.సి మొదటి త్రైమాసిక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యాన పంటలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఉద్యాన వన రైతులకు బ్యాంకర్లు ఎక్కువగా రుణాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం అందించే సబ్సిడీ ఉద్యాన శాఖ ద్వారా లబ్ధిదారులకు చెల్లిస్తామని తెలిపారు. ఆయిల్ ఫామ్ కింద ఈ సంవత్సరం 192 మంది రైతులు 830 ఎకరాలలో పంట సాగు చేస్తున్నారని వివరించారు. ఉపాధి హామీ కింద 2వేల ఎకరాల పామాయిల్ సాగు చేయాలని పిడిని ఆదేశించారు. యువత ఉన్నత చదువుకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 లక్షల లోపు విద్యా రుణాలు అందించాలని, రుణాల మంజూరు కొరకు ప్రజావాణిలో అందించిన దరఖాస్తులపై సత్వరమే బ్యాంకర్లు స్పందించాలని సూచించారు. రుణాల మంజూరులో లబ్ధిదారులను బ్యాంకర్లు ఇబ్బంది పెట్టొద్దని తెలిపారు. రైతులకు అందించే పంట రుణాల లక్ష్యం పూర్తి కానందున సత్వరమే పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఈ వానాకాలంలో రైతు బంధు కింద 2,76,764 మంది రైతులకు రూ. 310.82 కోట్లు పెట్టుబడి సహాయం అందించామని అలాగే రుణమాఫీ కింద ఇప్పటి వరకు 48,884 మంది రైతులకు రూ.218 కోట్లు చెల్లించామన్నారు. ముద్ర పథకం కింద అందించే రుణాలు వికలాంగులకు కూడా అవకాశం కల్పించి వారి ఆర్థిక భరోసా కు చేయూత అందించాలని సూచించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన యూనిట్లను గ్రౌండింగ్ చేసిన వెంటనే యూనిటను ఆయా బ్యాంక్లకు వెంటనే అందించాలని సూచించారు. జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పంట రుణాల రూ. 2614.67 కోట్ల లక్ష్యం ఉండగా మొదటి త్రైమాసికంలో రూ.615.22 రుణాలను అందించి 23.53 శాతం వృద్ధి సాధించామని, టర్మ్ లోన్స్ రూ.1363.93కోట్లకు రూ. 872.96కోట్ల రుణాలను అందించి 64 శాతం వృద్ధి, చిన్న,మధ్య, భారీ తరహా పరిశ్రమలకు రూ. 457.47కోట్ల లక్ష్యానికి రూ.377.23కోట్లు, విద్యా రుణాల రూ.36కోట్ల లక్ష్యానికి రూ.1.35కోట్లు, గృహ రుణాలు రూ.180.03కోట్ల లక్ష్యానికి రూ.11.87కోట్లు, అలాగే ఇతర రుణాల కింద టార్గెట్ రూ. 103.44కోట్ల లక్ష్యానికి గాను రూ.10.61కోట్ల రుణాలను అందించినట్లు తెలిపారు. అదే విధంగా నాన్ ప్రయారిటీ సెక్టర్ల రుణాల కింద రూ. 377.59కోట్ల లక్ష్యానికి రూ.414కోట్లు అంరించినట్లు పేర్కొన్నారు. మొత్తం మొదటి త్రైమాసికంలో 44.85 శాతం రుణాలను అందించినట్లు తెలిపారు. అలాగే స్వయం సహాయక సంఘాల రుణాల కింద రూ.589.10కోట్ల లక్ష్యానికి రూ. 102.10కోట్లు అందించి 17.33 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. ఈ సమావేశంలో ఒట్ల బాపూజీ, తన్నా సంగ్మా, నాబార్డ్ సత్యనారాయణ, జ్యోతి, బ్యాంక్ సీఈఓ మదన్ మోహన్, శ్రీనివాసులు, విజయ్ భాస్కర్, వివిధ బ్యాంక్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలి

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త:** స్పష్టమైన ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్షిస్తూ... ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అందరూ సహకరించాలని కోరారు. సెప్టెంబర్ 19 వరకు ఓటరు ముసాయిదా జాబితా కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లాలో 01.10.2023 నాటికి 18సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామ మార్పులు సవరణలు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల ద్వారా ఓటు నమోదుకు సహకరించాలని, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారమ్ 6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తేదీ 16.7.2003 నుండి 29.8.2023 వరకు మొత్తము 16,476 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 3626 ఆమోదించబడగా, 15 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగతా 12,835 దరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు. ఎపిక్ కార్డులకు సంబంధించి మొదటి దశలో 14,750 ఓటర్ కార్డులను, రెండవ దశలో 13,386 ఓటరు కార్డులను స్పీడ్ పోస్ట్ ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని, మూడవ దశలో ఉన్నటువంటి 21,418 ఓటరు కార్డులు ముద్రణ దశలో ఉన్నాయని, వీటిని కూడా స్పీడ్ పోస్ట్ ద్వారా అందరు ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా ఓటరు గుర్తింపు ఎపిక్ కార్డు పోగొట్టుకున్నట్లయితే డూప్లికేట్ కార్డు కోసం మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వివరాలను అందించడం జరుగుతుందని, బూత్ లెవల్ అధికారుల వివరాలను రాజకీయ పార్టీలకు అందించడం జరిగిందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా తమ బూత్ లెవల్ ఏజెంట్ల వివరాలను ఇవ్వాలని, వాటి వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగే విధంగానే నియోజకవర్గ స్థాయిలో, బూత్ లెవల్ స్థాయిలో సమావేశాలు జరుగుతాయని, ఓటర్ నమోదు మార్పులు, చేర్పులు, తొలగింపులపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతిధులకు ఓటరు నమోదు కార్యక్రమంపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని సూచించారు. స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలపై గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులలో మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కర్రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బంటు రామచంద్రయ్య, గడ్డం వెంకటేష్, ఎ.కిరణ్, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ కార్యకర్తలు




**భువనగిరి ప్రభాతవార్త :** 12వ వార్డు బీజేపీ కౌన్సిలర్ ఊదరి లక్ష్మీ సతీష్, పార్టీ సీనియర్ నాయకులు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు నీలం రమేష్‌తో పాటు మరికొంతమంది సీనియర్ నాయకులను ప్రలోభాలకు గురి చేసి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడం సమంజసం కాదంటూ ఆ పార్టీ పట్టణ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఎమ్మెల్యే వైఖరిని ఖండిస్తూ క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి వెళ్ళి ఎమ్మెల్యే ఫ్లెక్సీ, బొమ్మలను దగ్ధం చేసి తీవ్ర నిరసనకు వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు మాట్లాడుతూ .. కేసీఆర్ ఎమ్మెల్యేలను అంగట్లో కొన్నట్లు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రలోభపెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి చౌకబారు చర్యలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజల్లో బలం లేని ఎమ్మెల్యే తెర పార్టీల ప్రజాప్రతినిధులను కొనుగోలు చేసి గెలవాలనుకోవడం మూర్ఖత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చంద మహేందర్‌గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, నాయకులు బొర్రా రాకేష్, పంచేదుల బలరాం, పుల్ల శివశంకర్, రత్నపురం శ్రీశైలం, పట్టణ కార్యదర్శి ఉడత భాస్కర్, ఎంగిలి లక్ష్మణ్, రాళ్ళబండి కృష్ణచారి, వాస నర్సింగ్, ఎందుగాని సంతోష్, పోకల ఎటయ్య, మహమూద్, వల్లంశెట్టి నాగేష్, కల్లూరి జంగీర్, కాముని వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీష్ రెడ్డి



**సూర్యాపేట,ఆగస్టు 30ప్రభాతవార్త :** సోదరభావానికి నిలువెత్తు నిదర్శనమే రాఖీ పౌర్ణమి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల్లో గొప్ప ఆచారమని పేర్కొన్నారు. ప్రజల మధ్య సోదరభావం మరింతగా ఫరిడవిల్లాలని ఆకాంక్షించారు. సోదరభావంతో ప్రేమానురాగాలతో ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతున్న గొప్ప ఆచారమని పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల సందర్భంగా ప్రజల నడుమ సహోదర భావం మరింతగా పరిడవిల్లాలని మంత్రి జగదీష్ రెడ్డి ఆకాంక్షించారు.రక్షాబంధన్ వేడుకల సందర్భంగా ప్రజలకు మంత్రి జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# పరిపాలన సౌలభ్యం ఎంతో సులభతరం

- మెడికల్, సి.పి.ఓ, ఫిషరీస్ కార్యాలయాలు ప్రారంభం



**సూర్యాపేట,ఆగస్టు 30ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు. నూతన కలెక్టరేట్ లో అన్ని శాఖలు ఒకే సముదాయంలో ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు అన్నారు. శుక్రవారం ట్రు. హర్షవర్ధన్ ,సి.ఓ.ఓ జి. వెంకటేశ్వర్లు, రూపెందర్ సింగ్ లతో కలసి కలెక్టరేట్ నందు మొదటి అంతస్తులో మెడికల్ కార్యాలయం, ప్రణాళిక శాఖ , ఫిషరీస్ కార్యాలయాలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం లో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కలెక్టరేట్ సముదాయంలో అన్ని శాఖల ద్వారా ప్రజలకు మెరుగైన సేవాలందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే అన్ని కార్యాలయాలను సంబంధిత శాఖల అధికారులకు నూతన కార్యాలయాలొక్కి మార్పడం జరుగుతుందని తెలిపారు. పలు కార్యాలయాలు ప్రారంభించిన అనంతరం అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# డాక్టర్ జహీదాబేగంకు గిన్నిస్ బుక్ అఫ్ రికార్డ్‌లో చోటు



**హాలియా, ప్రభాతవార్త:** అగస్టు 30: అనుముల మండలం హజారీగూడెం గ్రామానికి చెందిన జహీదాబేగంకు గిన్నిస్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డులో చోటు దక్కింది. తమిళనాడులోని ఈఎస్ఎన్ పబ్లికేషన్స్ అధ్వర్యంలో గిన్నిస్ రికార్డుకై ఒక లక్ష 100 పేజీల ప్రపంచంలోనే అతి పెద్ద జీనియస్ వరల్డ్ రికార్డ్ గ్రంథాన్ని రూపొందించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుంచి హైదరాబాద్‌లోని హయత్‌నగర్ డిగ్రీ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకురాలు, రాచకొండ ఎన్ఎస్ఎస్ పీవో మార్గదర్శక్‌గా విధులు నిర్వహిస్తున్న జహీదాబేగం ఎడిటర్‌గా, షీ ఫర్ హర్ సెల్ఫ్ అనే పుస్తక రచయితగా 200 అర్టికల్స్ రూపొందించి ప్రపంచ అతిపెద్ద గ్రంథంలో భాగస్తులయ్యారు. ఇందుకు గాను ఈనెల 28న చెన్నైలోని హోటల్ తురియాలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ జహీదా బేగంకు గిన్నిస్ బుక్ అఫ్ రికార్డ్ నుంచి ప్రత్యేకంగా ప్రశంసా పత్రం, గిన్నిస్ రికార్డ్ అఫీషియల్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈవిషయం దేశానికే తెలంగాణ రాష్ట్రం తరుపున అతిపెద్ద రికార్డును సాధించడంతో ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈగిన్నిస్ రికార్డును తన తండ్రి దస్తగిరికి అంకితం ఇస్తున్నట్లు డాక్టర్ జహీదాబేగం తెలిపారు. గిన్నిస్ రికార్డులో చోటు పొందిన డాక్టర్ జహీదా బేగంను హజారీగూడెం గ్రామస్థులు, పలువురు రాజకీయ నాయకులు, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు, సన్నిహితులు అభినందించారు.

# కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయం

## అభ్యర్థి ఎవరైనా సరే గెలుపునకు కృషి చేయాలి
## సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
## ఎవరైనా సరే కక్ష సాధింపులు మానుకోవాలి
## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చిట్‌చాట్



**నల్లగొండటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త**
వచ్చే శాసనసభ ఎన్నికలలో కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో మీడియాతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరైనా సరే ఎన్నికలలో పార్టీ గెలుపుకు కృషి చేయాలని పేర్కొన్నారు. కెసిఆర్ 9సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. టికెట్ దక్కని వారు ఎవరైనా సరే అసమ్మతి లేకుండా కక్ష సాధింపులు మానుకొవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లన్నీ సాధ్యమయ్యేవికావని అది అసాధ్యమన్నారు. రాజకీయాలలో ఓర్పు చాలా అవసరం, ప్రస్తుతం నాయకులలో ఓపికలు తగ్గాయన్నారు. గ్రూపులు కట్టడం, అసాంఘిక శక్తులకు నేను దూరంగా ఉంటానని పాముకు పాలు పోసి పెంచవద్దన్నారు. రాజకీయాలలో కులాలకు, మతాలకు ప్రాధాన్యత ఉండదు. ప్రజలతో మమేకమైన వారికే ఆదరణ పెరుగుతుందనాన్నరు. నాపై కొందరు అధిష్టానానికి ఫిర్యాదు చేశారని, జిల్లాలో రాజకీయాలల్లో గౌరవప్రదంగా ఉంటానని, అనవసరమైన విషయాలలో జోక్యం చేసుకోనని తెలిపారు. రాజకీయాలలో అసంతృప్తులు, విబేదాలు ప్రతి పార్టీలో ఉంటాయని ఇవి సర్వసాధారణమన్నారు. 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఒకే ఒకసారి ఓడిపోయాను తప్ప నాపై ఎలాంటి కేసులుగానీ, ఎలిగేషన్ లేవని తెలిపారు. 1992 నుండి 2023 వరకు నా రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చూశానన్నారు. రాజకీయాలలో ఉన్న ప్రతి నాయకుడు ప్రజల్లో ఆత్మవిశ్వాసం, గౌరవం కాపాడుకోవాలని అది దృష్టిలో పెట్టుకొని రాజకీయాలు చేయాలని సూచించారు. అహంకారం, ఈర్ష్యా రాజకీయాలు చేయవద్దన్నారు.

# ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**కోదాడ రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త**
ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా అడిషనల్ పిడి పెంటయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి సామాజిక తనిఖీ ప్రజావేదికలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రజా వేదికలో గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 13వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ 16 గ్రామపంచాయితీలకు సంబంధించిన పనులు రూ. 11,39,29,957 కాగా కూలీల వేతనాలు రూ. 9,96 91,918, సామా గ్రి రూ. 14238039, ఫారెస్ట్ 1437170 ఖర్చులు అయ్యాయని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగిందన్నారు. గ్రామానికి సంబంధించిన సిబ్బందిని కార్యదర్శిని వారు చేసినర పొరపాట్లను తెలియజేశారు. కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వలన వారికి పెనాల్టీ రూ. 76290 ఫైన్‌ఖఖ వేసినట్లు తెలిపారు. మస్టర్‌లో సంతకాలు నిర్లక్ష్యం వహించిన సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయశ్రీ, హోమ్ బూడ్స్‌మన్ లచ్చిరాంనాయక్, గుడిబండ సర్పంచ్ అలివేలు మంగమ్మ, ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు, ఎస్‌టిఎం అజయ్, రమేష్, ముత్తయ్య, రాజు, ఈసీ నాగేశ్వరరావు, ఏపీవో టానియా, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.2లక్షల ఎల్‌వోసీ చెక్కుల అందజేత

## పేదలకు ఎల్లవేళలా అండగా కేసిఆర్ కుటుంబం
## డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**
నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ మరియు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యురాలు సహకారంతో యాదగిరిగుట్టకు చెందిన వడ్లకొండ భారతమ్మ ఇటీవల అనారోగ్యం కారణంగా హైద్రాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స కోసం రూ.2లక్షల ఎల్‌వోసీకు ధరఖాస్తు చేసుకోగా .. చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ మాట్లాడతూ .. కేసిఆర్ ప్రభుత్వం పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల జడ్పీటీసీ తోటకూరి అనురాధ, చొల్లేరు సర్పంచ్, తోటకూరి బీరయ్య, మాజీ మార్కెట్ రవీందర్‌గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలందరికి రక్షాబంధాన్ శుభాకాంక్షలు

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



రక్షాబంధన్ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు నియోజక వర్గ శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ళ మధ్య అనుబంధాన్ని ప్రతిబింబినస్తుందని, భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీతో అన్నా చెల్లెళ్ళ ప్రేమానుబందం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సోదరులంతా తమ అక్కా చెల్లెళ్ళపై అనిర్వచనీయమైన ప్రేమను కురిపించడంతో పాటు వారి రక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని, ఆడబిడ్డలు అనురాగంతో తమ అన్నాదమ్ముల చేతికి రాఖీ కట్టడం గొప్ప సందర్భంగా అభివర్ణించారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**తుర్కపల్లి, ప్రభాతవార్త :**
తుర్కపల్లి మండల కేంద్రంలో బిజేపీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్ ఆధ్వర్యంలో బిజేపీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మహిళలకు రాఖీ పండుగ సందర్భంగా నరేంద్రమోడీ గ్యాస్ సిలిండర్ రూ.200, ఉజ్వల స్కీం కింద రూ.200లు మొత్తం రూ.400ల చొప్పున తగ్గిస్తున్నట్లు తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెండే నర్సింహులు, పడాల శ్రీనివాస్, గొర్ల రామచంద్రం, జక్కుల వెంకటేశం, గుండెబోయిన మల్లేష్, బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మేకల పాండుయాదవ్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు చాన్‌పాషా, వల్లకాటి వెంకటేష్, రాజు గౌడ్, బర్ల లచ్చయ్య, దూప్ సింగ్, గోపాల, అచ్చయ్య, ఆకుల భాస్కర్, తరుణి శ్రీహరి, కందుకూరి వేణు, ఆకుల భాను, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి బీసీ బంధు అందించాలి

## భాజాపా మండల అధ్యక్షులు మల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
ఆత్మకూరు(ఎం) మండలంలో బీసీ కులవృత్తులకు బీసీ బంధు పథకం మండలంలో పక్కదారి పట్టిందని భాజపా మండల అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి ఆరోపించారు. అధికార పార్టీ నేతలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సూచించిన వారికే ఇష్టానుసారంగా ఇచ్చారని అన్నారు. మండలంలో చెక్కుల పంపిణీ నుండే కారు కలవరం మొదలైందన్నారు. ఇప్పటి వరకు అందించిన బీసీ ఆర్థిక సహాయం చెక్కులు మొత్తం బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికే రావడం, అది కూడా ఒక్కో గ్రామానికి రెండు, మూడే రావడం, ధరఖాస్తు చేసుకున్న అర్హుల కంటే బీఆర్ఎస్ నేతలకే ఎక్కువ అని అన్నారు. బీసీల్లో ఏ ఆధారం లేకుండా కేవలం రెక్కల కష్టం మీద బ్రతికే పేదలను విస్మరించి పార్టీ నాయకులకు ఆర్థిక సహాయం అందివ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బీసీ బంధులో చెక్కులు అందుకున్న వారంతా బీఆర్ఎస్ క్రియాశీలక సభ్యులు కావడంతో గ్రామ స్థాయి నుండి జిల్లా వరకు ప్రస్తుతం వారే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, రాఘవపురం గ్రామస్తులు నర్సిరెడ్డి, తిరుమలేష్, మహేష్, శంకరయ్య తదితరులు పాల్గొనగా బిజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంతోష్, వంగాల శ్రవన్‌కుమార్, మరుపాక మధు, మరుపాక వెంకటేష్, మరుపాక స్వామి, గుండు అరుణ్‌కుమార్, బంటు తిరుమలేష్, సోమ జానరెడ్డి, దాసరి మల్లారెడ్డి, సుధగాని శంకరయ్య, కూరెళ్ళ మహేష్, మరుపాక మత్యగిరి, కూరెళ్ళ తులసిదాస్, తోలుపునూరి ఉదయ్‌కిరణ్, మహమ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు రాఖీలు కట్టిన ఎఎన్ఎంలు



**నల్లగొండ అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త**
గత 15 రోజులుగా సర్వీస్ క్రమబద్ధీకరించాలని కోరుతూ సెకండ్ ఎఎన్ఎ ంలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ రెండవ ఎఎన్ఎంలను రెగ్యులర్ చేయాలన్నారు. గత 16 నుండి 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలు నిర్విరామంగా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం పనిచేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎఎన్ఎంలు జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్‌కు రాఖీలు కట్టి సమస్యలను ప్రభుత ్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కోశాధికారి డి. వెంకన్న, డివిజన్ కార్యదర్శి లెనిన్, రెండవ ఎఎన్ఎంల యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, హరిత, గీతరాణి, సరిత, అన్నపూర్ణ, శోభ, అండాలు, సౌజన్య, పద్మ, సలోని, అందమ్మ, భవాని, విద్య, ఇప్పత్, బ్లెస్సి, నాగశ్రీ, సంతోష. భాగ్య, శైలజ, కవిత, అ ండాలు, సరళ, సువర్ణ, సత్యమ్మ, పార్వతి, సుమతి, పద్మావతి, శోభ, రుక్సానా, సుప్రియ, సాలమ్మ, గీత, నీలవేణి, అవిల, శారద, విజయలక్ష్మి, జ్యోతి, లలిత, శ్రీలత, నూర్జహాన్, ధనలక్ష్మి, అరుణ, ప్రేమలత, సుమలత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటా

## కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్‌గౌడ్

**బీ.బీ నగర్, ప్రభాతవార్త :** బీబీ నగర్ మండలంలో పడమటి సోమారం గ్రామానికి చెందిన ఏర్పుల వెంకయ్య ఇటీవల మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భువనగిరి నియోజకవర్గంలో ఏ కుటుంబానికి ఆపద వచ్చిన తాను ముందుండి వారికి సాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధిగారి బసవయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ శ్రీనివాస్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వా రామకృష్ణారెడ్డి, వార్డు సభ్యులు కొండల్, కిషోర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరు: మొగులయ్య



చింతపల్లి, ఆగస్టు 30, (ప్రభాతవార్త):
అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అణిచివేయలేరని చింతపల్లి బీఎస్పీ మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. సూర్యాపేటకు చెందిన బీసీ నాయకులు ఒట్టే జానయ్య యాదవ్‌పై మంత్రి జగదీష్‌రెడ్డి అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేటకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ బహుజన బిడ్డ అయినా సూర్యాపేట ప్రాంతానికి చెందిన ఒట్టే జానయ్య యాదవ్ అతను అనుచరులు కుంటుబ సభ్యులపై రెడ్డి కులాహంకారంతో అధికార మదంతోటి మంత్రి జగదీష్‌రెడ్డి రాజకీయ కక్షతో బాగంగా ఒకేరోజు 71 అక్రమ కేసులు బనాయించి చేస్తున్న రాక్షస క్రీడకు వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఇచ్చిన చలో సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా చింతపల్లి బీఎస్పీ మండల పార్టీ నాయకులు అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య ఆధ్వర్యంలో సూర్యాపేట కార్యక్రమానికి వెళ్లే క్రమంలో బయటకు వెళ్లకుండా అరెస్టు చేయడం జరిగిందన్నారు. కులంకార మంత్రి జగదీష్‌రెడ్డి కుట్రలను చిత్తు చేసి జానయ్యయాదవ్‌ని కాపాడుకుంటామని రాబోయే ఎన్నికల్లో మదమెక్కిన మంత్రిని చిత్తుచిత్తుగా ఓడిస్తామని బహుజన జోలికొస్తే ఏనుగుల గుంపుతో తొక్కిస్తామని హెచ్చరించారు. మండల ఉపాధ్యక్షులు కంబాలపల్లి యాదగిరి, పల్లె శ్రీకాంత్, నల్లశ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాల్సి




మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 30 (ప్రభాతవార్త)
సూర్యాపేటకు చెందిన డిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వట్టే జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులపై తలపెట్టిన నిరసన కార్యక్రమానికి వెళ్తున్న యాదవ సంఘం నాయకులు, బిఎస్‌పి నాయకులను బుధవారం మిర్యాలగూడ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. యాదవ సంఘం అధ్వర్యంలో నల్లగొండలో తల పెట్టిన నిరసన సభకు వెళ్లేందుకు సన్నద్ధమైన యాదవులను తెల్లవారుజామునే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో వైపు వట్టే జానయ్యపై జరుగుతున్న పరిణామాలను నిరసిస్తూ బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ సూర్యాపేటలో తలపెట్టిన నిరసన సభకు వెళ్లేందుకు సన్నద్ధమైన బిఎస్‌పి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిని ఒన్‌టౌన్, రూరల్ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్‌లతో ప్రతిపక్ష పార్టీల నాయకులను అణగదొక్కడం సరైంది కాదన్నారు. అరెస్ట్ చేసిన వారిలో పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంగుల బిక్షంయాదవ్, బచ్చన మహేష్‌యాదవ్, జవ్వాజి సత్యనారాయణయాదవ్, ఎర్రయ్య, మురళి, చిమట శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, బిఎస్‌సి నాయకులు డాక్టర్ జాడి రాజు, మహేష్ తదితరులున్నారు.

# విద్యార్థులను భేషరత్తుగా విడుదల చేయాలి




మిర్యాలగూడ రూరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)
రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 13వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలుగుదేశం పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో విద్యార్థి ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ మంగళవారం స్కూల్ అఫ్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్దతిలో ధర్నా చేస్తున్న డిఈడి, బిఈడి అభ్యర్థులపై అత్యుత్సాహంతో పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అదుపులోకి తీసుకున్న వారిని వెంటే భేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఉద్యోగాలపై కఠినంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరుద్దీన్‌బాబా, టిఎన్ఎస్ఎఫ్‌ఎ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు, చిలకల వెంకన్నయాదవ్, రావిరాల నాగేందర్, రమేష్‌నాయక్, భాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి: పల్లా దేవేందర్‌రెడ్డి

మిర్యాలగూడ రూరల్, అగస్టు 30 (ప్రభాతవార్త)



అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని సెప్టెంబర్ 11 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఎఐటియుసి అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానికంగా జరిగిన అంగన్‌వాడీ టీచర్ల సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు మరింత పెరిగిపోయాయన్నారు. అన్‌లైన్‌యాప్‌తో అంగన్‌వాడీలు మానసిక వత్తిడికి గురవుతూ అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. తక్షణమే పనిభారం తగ్గించాలని అయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎఐటియూసి డివిజన్ కార్యదర్శి ఎండి సయీద్, డివిజన్ నాయకురాలు సిహెచ్ సుజిత, వజ్రమ్మ, కవిత, రాణి, భద్రమ్మ, విజయ, అంజమ్మ, వనజ, గీతా, సైదాబి, అరుణ, అంజలి, సైదమ్మ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

# పూల మొక్క కోసం ఘర్షణ..వృద్ధురాలి మృతి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 30 (ప్రభాతవార్త)
చిన్నపూల మొక్క కోసం జరిగిన ఘర్షణ కాస్త..చినికి చినికి గాలి వానగా మారి..దాడిలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ డి.నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అంకమ్మ(85) పక్కింట్లో ఉండే బర్రె శిలువమ్మ మంగళవారం ఉదయం పూలమొక్కను పికి వేయడంతో ఘర్షణ పడ్డారని, వివాదం మనసులో పెట్టుకున్న శిలువమ్మ తిరిగి రాత్రి 9:30గంటల సమయంలో అద్దంకి అంకమ్మ ఇంటికి వెళ్లి వాగ్వివాదానికి దిగి కోపంతో మంచంపై ఉన్న అంకమ్మను కిందికి గుంజి, దాడి చేయడంతో అమె దెబ్బలకు తాళలేక కొద్ది సేపటికి మృతి చెందిందని తెలిపారు. మృతురాలి కుమార్తె కాశీమళ్ల మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

# పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు

జాజిరెడ్డిగూడెం 30 (ప్రభాతవార్త)
మండల పరిధిలోని కోడూరు ఎంపి యుపిఎస్ పాఠశాలలో బుధవారం రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు సాయిలు, రాము, విద్యార్థులు పాల్గొన్నారు.




# ముదిరాజులకు ప్రాధాన్యత కల్పించిన పార్టీలకే ఓటు వేస్తామంటూ తీర్మానం

ఆత్మకూర్‌ఎస్, ఆగస్టు 30, (ప్రభాతవార్త):



ముదిరాజ్ కులానికి చట్టసభల్లో జనాభా ప్రాతిపదికన టికెట్లు కేటాయింపు ఇచ్చిన పార్టీలకు ఓటు వేస్తామంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్‌ఎస్ మండలం బొప్పారం గ్రామంలో బుధవారం ముదిరాజులంతా విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన తమ కులానికి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించిన పార్టీలకు ఓట్లు వేస్తామంటూ తీర్మానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు చక్కల వీరభద్రయ్య, మండల అదికార ప్రతినిధి సిరికొండ సురేష్, సొసైటీ సంఘ అధ్యక్షులు చక్కల నాగరాజు, ఉపాధ్యక్షులు శ్రీను, సొసైటీ సంఘ కార్యదర్శి చక్కల బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఐలయ్యకు రాఖీ కట్టిన కాంగ్రెస్ పార్టీ మహిళలు

ఆలేరు, ఆగస్టు 30, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ కేంద్రంలో రక్షాబంధన్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం రోజున స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య రాఖీలు కట్టి స్వీట్ తినిపించి రాఖీల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్, జహంగీర్, అంగడి ఆంజనేయులు, మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేస్, జూకంటి సంపత్, ఎగ్గిడి మల్లయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి రేషన్‌కార్డులు ఇవ్వాలి: డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 30 (ప్రభాతవార్త)
తెలంగాణలో అర్హులైన వారందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి కోరారు. బుధవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఎంతోమంది పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొత్తగా పెళ్ళియిన యువతులు రేషన్‌కార్డు లేక సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి గ్రామం, వీధిలో వందల సంఖ్యలో రేషన్‌కార్డుల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికే వేలాదిమంది రేషన్‌కార్డుల కోసం అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరికి రేషన్‌కార్డులను వెంటనే మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

# పిడిఎస్‌యు ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్దం

సూర్యాపేట రూరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)

జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల శ్రీ చైతన్య విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను బుధవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్పోరేట్ విద్యా సంస్థలను తన్ని తరిమేస్తాని చెప్పి తరువాత శ్రీ చైతన్య, నారాయణ విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్నారని ఆరోపించారు. శ్రీ చైతన్య విద్యా సంస్థలకు కొమ్ముగాస్తున్న కరీంనగర్ డీఈవో, హుజూరాబాద్ ఎంఈవోలను తక్షణమే సస్పెండ్ చేసి కరీంనగర్ జిల్లా పిడిఎస్‌యు అధ్యక్ష, కార్యదర్శులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా హుజూరాబాద్‌లో శ్రీ చైతన్య పాఠశాలను నిర్వహిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. రాష్ట్రంలో శ్రీ చైతన్య విద్యా సంస్థలను వెంటనే రద్దు చేయాలని, ఫీజుల దోపిడిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ




చేపట్టాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు

# మంత్రి కార్యాలయాన్ని ముట్టడించిన బిఎస్పీ నాయకులు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌పై జరుగుతున్న దౌర్జన్యాలను ఖండిస్తూ బిఎస్పీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజుల నుండి వట్టె జానయ్యయాదవ్, వారి బంధువులపై అనేక రకమైన అక్రమ కేసులు పెట్టి వేధించడం జరుగుతుందని వారికి మద్దతుగా బుధవారం ఛలో సూర్యాపేట కార్యక్రమంలో భాగంగా క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందని తెలిపారు. మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయించిన జానయ్యయాదవ్ భాదితులు: సూర్యాపేటలో అనేక రకమైన అ క్రమాలకు, భూకబ్జాలకు పాల్పడుతూ బెదిరింపులకు గురి చేస్తున్నారని కొంత మంది భాదితులు బుధవారం మానవ హక్కుల



కమీషన్‌ను ఆశ్రయించారు. జానయ్య అక్రమాల నివేదికతో మానవ హక్కుల కమీషన్ ముందు హాజరావ్వలని జిల్లా ఎస్పీని కమీషనర్ ఆదేశించారు.

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి స్పూర్తితో సేవా కార్యక్రమాలు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్పూర్తితో పట్టణంలో గత రెండు నెలల నుండి ఏరియా ఆసుపత్రి, కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద ప్రతి రోజూ అల్పాహారం పంపిణీ చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. గండూరి రామస్వామి - జానకమ్మ, గండూరి సత్యనారాయణ - జోనాల జ్ఞాపకార్థం 365 రోజుల పాటు నిర్వహించే ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద బుధవారం పేదలకు, బాటసారులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ మంత్రి జగదీష్‌రెడ్డి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ది చేస్తున్నారన్నారు. ప్రజలకు తమకు కష్టం వచ్చినప్పుడు క్యాంపు కార్యాలయానికి వెళ్లి మంత్రి దృష్టికి



తీసుకెళ్తే ప్రజల సమస్యల పరిష్కారానికి మంత్రి కృషి చేస్తున్నారన్నారు. సీఎం పర్యటనలో జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేయడం హర్షణీయమన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి చేస్తున్న అభివృద్ది పథకాలకు సంతోషించిన సీఎం కెసిఆర్ జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్‌ను మంజూరు చేయడం జిల్లా ప్రజల అదృష్టమన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి రమేష్, జూలకంటి నాగరాజు, తేరట్‌పల్లి సతీష్, బెజగం ఫణి, తెలుకుంట్ల వెంకన్న, కస్తూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టు హేయమైన చర్య

పెన్‌పహాడ్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)



బిఎస్పీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండల బిఎస్పీ అధ్యక్షుడు భీమపంగు నాగరాజు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బిఎస్పీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వట్టె జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులపై నిరసన కార్యక్రమాలకు వెళ్తుండగా ముందస్తు అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు రణపంగ శ్రవణ్, మండల ప్రధాన కార్యదర్శి కొండమీది బుచ్చిబాబు, పాల్వాయి గణేష్, మామిడి మహేష్, మధు, మహేష్, ప్రసాద్, ప్రమోద్, వేణు, గోపి, నవీన్, రమేష్, గోపి, మధు, నిఖిల్, భిక్షం, జీవన్‌లను అరెస్టు చేశారు.

## ఆరోగ్య సూర్యాపేటగా తీర్చిదిద్దాలి

సూర్యాపేట కల్చరల్, ఆగస్టు 30 (ప్రభాతవార్త)

సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హర్షవర్ధన్‌ను వారి ఛాంబర్‌లో కూర్చోబెట్టి వారిని సన్మానించారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖకు చెందిన వివిధ యూనియన్లకు



చెందిన నాయకులు కలెక్టర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ విధులను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, సూర్యాపేట జిల్లాను ఆరోగ్య సూర్యాపేటగా మార్చే ప్రయత్నం వైద్య ఆరోగ్యశాఖకు చెందిన వైద్యులు, సిబ్బంది తీసుకుని ఆరోగ్య పథకాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ, కళ్యాణ్ చక్రవర్తి, సాహితీ, చంద్రశేఖర్, శ్రీనివాసరాజు, సుదర్శన్, యాతాకుల మధుబాబు, కిరణ్, శ్రీను, భాస్కర్‌రాజు, యాదగిరి, భూతరాజు సైదులు, షాబుద్దీన్, కృష్ణమూర్తి, ఉపేందర్, విక్రమ్, వినోద్, శశాంక్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట వార్త

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు

చింతపల్లి, ఆగస్టు 30, (ప్రభాతవార్త):




భారత విద్యార్థి ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చింతపల్లి మండలం కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థినీలతో సోదర భావం పెంపొందించుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా రాఖీ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు కుర్ర రాహుల్, చింతపల్లి మండల కార్యదర్శి శివకుమార్, శ్రీధర్, మహేష్, గణేష్, శిరీష, వెన్నెల, మంజుల, పావని, కార్తిక తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా మెడిదే శ్రీకాంత్

తిరుమలగిరి 30 (ప్రభాతవార్త)



మండలంలోని గుండెపురి గ్రామం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మెడిదే శ్రీకాంత్, ఎన్ఎస్‌యుఐ గ్రామశాఖ అధ్యక్షుడిగా అవిరబోయిన సందీప్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యనిర్వాహక అధ్యక్షులు గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, గుండెపురి గ్రామశాఖ అధ్యక్షులు బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్ భాస్కర్, యూత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సేవ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

తిరుమలగిరి 30 (ప్రభాతవార్త)

మండల కేంద్రంలో రాష్ట్రీయ స్వయం సేవ సంఘ్ తిరుమలగిరి ఖండా కార్యవహ ఎల్సోజు అశోక్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్సోజు అశోక్ మాట్లాడుతూ అలెగ్జాండర్ కోసం రోక్సానా తక్షశీల రాజు అయిన పురుషోత్తముడిని తన సోదరుడిలా భావించి రాఖీ కడుతుందని విశ్వ విజేతగా నిలవాలనే తపనతో గ్రీకు యువరాజు అలెగ్జాండర్ క్రీస్తు పూర్వం 326 లో భారతదేశంపై దండెత్తుతూ వచ్చాడని అదే సమయంలో బాక్ట్రియన్ యువరాణి రోక్సానాను వివాహం చేసుకొని ఆ పెళ్లి బంధం వల్ల ఆసియాలో ముఖ్యంగా జీలం, చినాబ్ నదుల మధ్య ఉన్న రాజ్యాలను జయించాలని భావించిన అలెగ్జాండర్ ఆ రాజ్యాలపై యుద్ధం చేసేందుకు సిద్ధమవుతాడని చెప్పారు. అదే సమయంలో జీలం నది ఒడ్డున పురుషోత్తముడు అలెగ్జాండర్ తన సైనికులతో కలిసి యుద్ధానికి బయలుదేరుతాడని అప్పటికే పురుషోత్తముడి పరాక్రమాల గురించి తెలుసుకున్న రోక్సానా తనను అన్నలా భావించి రాఖీ కడుతుందని ఓడిపోతే చంపొద్దని ఒకవేళ యుద్ధంలో అలెగ్జాండర్ ఓడిపోతే తనను చంపొద్దని ఆమె కోరుతుందని చెప్పారు.

## పేద విద్యార్థినికి ఆర్థికసాయం చేసిన మేడే రాజీవ్‌సాగర్

తుంగతుర్తి 30 (ప్రభాతవార్త)

పై చదువుల నిమిత్తం ఓ పేద విద్యార్థినికి ఆర్థికసాయం అందించి నేనున్నానంటూ ఆ కుటుంబానికి భరోసా కల్పించారు తెలంగాణ ఫుడ్స్ చైర్మెన్ రాజీవ్‌సాగర్. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని తన స్వగ్రామమైన వెలుగుపల్లి గ్రామానికి చెందిన టి.వెంకన్న కూతురు టి.గౌతమికి మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ఈసెట మొదటి సంవత్సరం సీటు లభించింది. కాగా ఆర్థిక ఇబ్బందులతో విద్యార్థిని ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని తన చదువు పూర్తయ్యే వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా నేడు మొదటి సంవత్సరం కాలేజీ ఫీజు చెల్లించేందుకు విద్యార్థినికి వారి కార్యాలయంలో డబ్బులు అందజేయడం జరిగింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిందే ..



**గుండాల, ప్రభాతవార్త :**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరువాతనే తిరిగి టీఆర్ఎస్ నేతలు ఓట్లు అడగాలని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో వాసవి గార్డెన్‌లో డీసీసీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా గుండాల సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్‌తో పాటు కొంతమంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ .. గొంగిడి సునీత కోట్లాది రూపాయలు సంపాదించుకుందే తప్ప ప్రజలకు ఎలాంటి సేవలు చేయలేదని ఆయన ఆరోపించారు. అనంతరం అండెం సంజీవరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షమయ్యగౌడ్, జిల్లా బ్లాక్ కమిటీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరిగౌడ్, మాజీ ఎంపీపీ ద్వావ కృష్ణారెడ్డి, మండల కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.శరీఫోద్దీన్, మాజీ జడ్పీటీసీలు కోల్కొండ యాదగిరి, కొండూరు విశాల లక్ష్మి, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, నాయకులు సూదగాని రామచంద్రయ్యగౌడ్, అనంతారం సర్పంచ్ డేనీస్‌రెడ్డి, ఎంపీటీసీలు కేమిడి అనిత రవికుమార్, సంఘీ అలివేలు వెంకటాద్రి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల రాజారత్నం, యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నగాని నారాయణ, అన్నెపర్తి యాదగిరి పొడిశెట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

**గుండాల, ప్రభాతవార్త :**



కొద్ది రోజుల్లో రాష్ట్రంలో వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో దళిత కాలనీలో నిర్వహించిన పల్లెనిద్ర కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడారు. అధికారులకు వచ్చిన అనతికాలంలోనే దళితుల సంక్షేమ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్యాకేజీ అమలు చేస్తుందన్నారు. దళితుల సంక్షేమానికి తోడ్పడ్డ ప్రభుత్వం ఏదైనా ఉందంటే అదే కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ప్రతి దళిత కాలనీ సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. కరోనా కష్టకాలంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లింగాల భిక్షమయ్యగౌడ్, జిల్లా బ్లాక్ కమిటీ అధ్యక్షులు ఈరసరపు యాదగిరిగౌడ్, మాజీ ఎంపీపీ ద్వావ కృష్ణారెడ్డి, మండల కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.శరీఫోద్దీన్, మాజీ జడ్పీటీసీలు కోల్కొండ యాదగిరి, కొండూరు విశాలలక్ష్మి, మాజీ ఎంపీపీ నూనె ముంతల వెంకటేశ్వర్లు, నాయకులు సూదగాని రామచంద్రయ్యగౌడ్, అనంతారం సర్పంచ్ డేనీస్‌రెడ్డి, ఎంపీటీసీలు కేమిడి అనిత రవికుమార్, సంఘీ అలివేలు వెంకటాద్రి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల రాజరత్నం, యూత్ కాంగ్రెస్ నాయకులు పొన్నగాని నారాయణ, అన్నెపర్తి యాదగిరి, పోడిశెట్టి వెంకన్న, లింగాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ కౌన్సిలర్‌లు, జిల్లా స్థాయి నాయకులు

**భువనగిరి, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసే అభివృద్ధి పనులను, భువనగిరి అభివృద్ధి కొరకు నిరంతరం శ్రమించే అభివృద్ధి ప్రధాత పైళ్ల శేఖర్‌రెడ్డి చేసే మంచి పనులు చూసి ఆకర్షితులై బిజేపీ కౌన్సిలర్‌తో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ వార్డు కౌన్సిలర్ ఊదరి లక్ష్మి సతీష్ వారి అనుచరులు, 13వ వార్డు నుండి బిజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నీలం రమేష్, వందమంది అనుచరులతో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డా.జడల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెల్దుర్తి రఘునాథ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజేహెచ్ -143 మండల నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ప్రభాతవార్త :**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయ యూడబ్ల్యూజేహెచ్ -143) మో త్కూరు మండల నూతన కమిటీని బుధవారం మో త్కూరులో జరిగిన సమా వేశంలో ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. మండల గౌరవాద్యక్షుడిగా గుంటి అయిల య్య, గౌరవ సలప ాదారు గా దబ్బెటి రమేష్, జిల్లా కమిటీ సభ్యులుగా మోత్కూరు ప్రదీప్‌శర్మ, పంగ నర్సిం గరావు, అధ్యక్షుడిగా కూరెళ్ళ వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా ఈదునూరి కృష్ణ, ఉపాధ్యక్షులుగా వారాల రాకేష్, కూరెళ్ళ విష్ణు, సహాయ కార్యదర్శిగా అవిశెట్టి యాదగిరి, కోశాధికారిగా బొడిగె శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా బోయిన వెంకటేష్, మోత్కూరు రమేష్, గోపాల్దాస్ సాయి ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ .. ప్రభుత్వం జర్నలిస్టులను అన్ని విధాల ఆదుకుంటుందని, ఇళ్ళ స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన యూనియన్ నాయకులకు, జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్యాస్ ధరలను తగ్గించడం హర్ష నీయం

**మోత్కూరు ప్రభాతవార్త:**



ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ఉజ్వల గ్యాస్ సిలిండర్‌పై రూ.400 రాయితీ, జనరల్ గ్యాస్‌పై రూ.200 తక్కువ చేసినందుకు రక్షాబంధన్ సందర్భంగా మహిళా మణులకు మోడీ ప్రభుత్వం కానుకగా ఇచ్చినందుకు బీజేపీ మోత్కూర్ ఆధ్వరనంయలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రంమలో జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళల కోసం పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందని, బుధవారం కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించడం హర్ష నియమన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీకి బీజేపీ మోత్కూరు శాఖ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధ్యక్షుడు బయ్యని రాజు, ప్రధాన కార్యదర్శులు సజ్జన మనోహర్, మరాటి అంజయ్య, పోచం సోమయ్య, నాయకులు మల్లెపాక సాయిబాబా, ముత్తినేని తిరుమలేష్, టంగుటూరి వెంకన్న, చిందం శీను, నల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# ప్రధానమంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**వలిగొండ, ప్రభాతవార్త :**



బిజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు రాఖీ పౌర్ణమి కానుక మా గృహ అవసరాలకు వినియోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలో రూ.200ల తగ్గింపు, ఉజ్వల స్కింలో పొందిన మహిళలకు రూ.400లు తగ్గించిన శుభ సందర్భంగా బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి సుధాకర్, రాచకొండ కృష్ణ, మైసొల్ల మచ్చగిరి, బచ్చు శ్రీనివాస్, బొల్ల సుదర్శన్, డోగిపర్తి సంతోష్, మారోజు అనిల్‌కుమార్, దయ్యాల వెంకటేష్, పోలు నాగయ్య, మాటూరి కిట్టు, సంకబుడ్డి, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**వలిగొండ, ప్రభాతవార్త :**



మండలంలోని మొగిలిపాక గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీసీ రోడ్ల పనులను బుధవారం మాజీ మత్స్యగిరిగుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహా, మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలిపాక రమేష్, పాల సంఘం డైరెక్టర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు ఖాయం

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్‌గా కొనసాగుతున్న గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ముచ్చటగా మూడవ సారి గెలుపు తథ్యమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మోటకొండూర్ మండలంలో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అలాగే మంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూర్ పట్టణ అధ్యక్షులు భూమండ్ల సుధీర్, పీఏసీఎస్ డైరెక్టర్ బొబ్బిలి యాదిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, అనంతల జంగారెడ్డి, సిరిబోయిన నర్సింగ్‌యాదవ్, నక్కిర్త ఉప్పలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, మండల నాయకులు భూమండ్ల శ్రీనివాస్, బల్దా సిద్దులు, భూమండ్ల బీరయ్య, పైళ్ళ బంగారు రెడ్డి, బొబ్బల అశోక్‌రెడ్డి, జివిలికపల్లి వెంకటేష్, కొంపెల్లి నరసింహా, బొబ్లిలి బుచ్చిరెడ్డి, బండి బంగారి, బొబ్బలి సిద్దారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలి

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటునమోదు చేయించుకోవాలని నేరేడుచర్ల తహసిల్దార్ కోరారు. ఆయన బుధవారం నేరేడుచర్లలో న్యూ అరబిందో స్పందన కళాశాలలో ఓటు నమోదుపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఏడాది నాలుగు సార్లు ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఓటు నమోదు ఆన్‌లైన్ విధానం ద్వారా గానీ, ఎన్నికల సంఘం యాప్ ద్వారా గానీ లేదా ఆయా గ్రామాలలో బూత్ లెవల్ (బిఎల్ఓ) అధికారులను గానీ సంప్రదించి ఫామ్ 6ద్వారా నమోదు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఓటును అమ్ముకోవద్దని ఓటు వేసే సమయంలో



ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల కరస్పాండెంట్ కట్ట ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అధ్యాపకులు ఆంజనేయులు, శ్రీధర్, సతీష్, చారి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# రాజ్యాంగం దళితులకు హక్కులు కల్పించింది

*ఆత్మకూర్ఎస్, ఆగస్టు 30, ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగం దళితులకు విధులతో పాటు హక్కులను కల్పించిందని డిప్యూటి తాహసిల్దార్ పుష్ప తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గట్టికల్లు గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన చట్టాలను, ప్రభుత్వ పథకాలను, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకునేందుకు వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎస్ఐ వెంకటరెడ్డి, సర్పంచ్ పూలమ్మ, ఆర్ఐ అంజయ్య, స్థానికులు, సాయికుమార్, నర్సయ్య, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు పంపిణీ

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మండలస్థాయి పాఠశాలల క్రీడా పోటీలలో పాల్గొనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలదిర్సించర్ల బాల బాలికలకు 30మందికి ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న బుధవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పేద విద్యార్థులు అధికంగా విద్యనభ్యసించే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మౌలిక సదుపాయాల కొరకు ఓజో ఫౌండేషన్ కృషి చేస్తుందని దిర్సించర్ల నందు రెండు పాఠశాలలకు మైక్‌సెట్లను అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ఎస్ఐ ఫలితాలలోవిజయం సాధించిన పాఠశాల పూర్వ విద్యార్థి నన్నెపంగ వినయ్, మల్లు సంజీవరెడ్డిలను ప్రధానోపాధ్యాయులు



బట్టు మధు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ బాధ్యులు నాగుల్‌మీరా, అమీర్, సైదులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మాధవి, ఉపాధ్యాయులు జి.శ్రీదేవి,జె.శ్రీనివాస్, ఎన్.విజయ్‌కుమార్, ఎం.యాదగిరి, ఎన్.కోటిరెడ్డి, ఎస్‌కె.సబియా, శబీనా తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్పీ నాయకుల అరెస్ట్

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్ ఛలో సూర్యపేట పిలుపు సందర్భంగా జిల్లా ఇంచార్జ్ రాపోలు నవీన్‌కుమార్, మండల అధ్యక్షులు కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జునలను బుధవారం నేరేడుచర్లలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బిఎస్పీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ముదిరాజ్ బిడ్డకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని, సూర్యపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కావాలని యాదవ సామాజిక వర్గానికి చెందిన బిడ్డ వట్టె జానయ్య యాదవ్ అడిగితే ..ఒకేరోజు 70 అక్రమ కేసులు నమోదు చేశారు




ఇదేన్యాయం అని బిఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఛలో సూర్యపేటకు పిలుపు ఇస్తే రాష్ట్రవ్యాప్తంగా బిఎస్పీ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడం అక్రమం అన్నారు.

# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*ఆలేరు, ఆగష్టు 30, ప్రభాతవార్త:*



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా గృహ అవసరాలకు ఉపయోగించబడే గ్యాస్ సిలిండర్‌కు 200 రూపాయలు, ఉజ్వల స్కీం కింద పొందిన మహిళలకు 400 రూపాయలు తగ్గించడంతో హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక రైల్వే ఆవరణంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు తునికి దశరథ, జిల్లా నాయకులు సముద్రాల శ్రీనివాస్, తోట మల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఎలగందుల రమేష్, పగడాల శ్రీనివాస్, చిక్క శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి క్రీడోత్సవాలలో భాగంగా బుధవారం నేరేడుచర్లలోని బిసి గురుకుల పాఠశాలలో 17 - 14 బాలుర విభాగంలో క్రీడా పోటీలను మండల విద్యాధికారి చత్రునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థిని, విద్యార్థులు క్రీడా నైపుణ్యం పెంపొందించడం కోసం నిర్వహించే ఈ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ క్రీడా పోటీలలో ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయి క్రీడలకు విద్యార్థులు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, గురుకుల ప్రిన్సిపల్ వెంకటప్పయ్య, పిడి.రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం

*నాగారం 30 ప్రభాతవార్త*



స్కూల్ ఫెడరేషన్ గేమ్స్‌లో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బుధవారం ఎంపిపి కూరం మణి వెంకన్న బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం క్రీడలను సజావుగా నిర్వహించిన వ్యాయామ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, పాఠశాల చైర్మన్లు నవనీత, మల్లేష్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్స వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున హైస్కూల్‌లో ఘనంగా రాఖీ ఉత్సవాలు

*నూతనకల్ 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో బుధవారం ముందస్తు రాఖీ పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలచే విద్యార్థులకు రాఖీ కట్టించి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రదానోపాధ్యాయులు మారగాని వెంకటగౌడ్ మాట్లాడుతూ రాఖీ పండుగ సోదరి సోదరీమణులకు గొప్పనైన ప్రేమనురాగాలను పంచే పండుగ అని ఈ పండుగకు కుల మత బేధాలు ఏమి ఉండవని అందరు సోదర భావంతో ఈ పండుగను జరుపుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. రాఖీ పండుగ విశిష్టతను వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యాదగిరిగౌడ్, రాజేశ్వరి, రామన్న, రమేష్, సాయిరాం, వీరన్న, యశ్వంత్, రాము, శ్రీలత, మౌనిక అనూష, జ్యోత్స్న, సునిత, శృతి, శ్రేయ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్చకుల వేతనముల పెంపు పట్ల బ్రాహ్మణ అర్చక సంఘాల హర్షం

*మేళ్లచెరువు ఆగస్ట్ 30 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం జరిగిన మండలస్థాయి బ్రాహ్మణ అర్చక సంఘాల సమావేశంలో సంఘ బాధ్యులు కొంకపాక రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ దూపదీప దేవాలయాల దూపదీప నైవేద్య పథకమునకు నెలకు రూ.6వేల నుండి రూ.10వేలకు పెంచిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ దూపదీప నైవేద్యపథకమునకు ఈనెల నుంచి ప్రభుత్వం ఇస్తున్న నెలకు రూ.10వేలలో దేవాలయంలో ప్రతినిత్యం దూపదీప నైవేద్యములకు నెలకు రూ.4వేలు ఖర్చు చేయాలని, మిగతా రూ.6వేలు ఆలయ అర్చకుల గౌరవ వేతనంగా ఉపయోగించుకోవాలని అన్నారు. దూపదీప నైవేద్య పథకంపట్ల, ఆలయాలు, అర్చకుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తూ నెలకు రూ.10వేలు చేయడం శుభపరిణామమని అన్నారు. ఈ సమావేశంలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, సురేందర్‌శర్మ, అనేక మంది దేవాలయాల అర్చకులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కళాకారులకు పిఆర్సి పెంపు పట్ల హర్షం

జాజిరెడ్డిగూడెం 30 ప్రభాతవార్త

తెలంగాణ సాంస్కృతిక సారధి 580 మంది కళాకారుల కుటుంబాలలో వెలుగు నింపిన ముఖ్యమంత్రి కెసిఆర్ 30 శాతం పిఆర్సి పట్ల తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు హర్షం వ్యక్తం చేశారు. అర్వపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు వేముల నరేష్, మేడిపల్లి వేణు ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారధి ఛైర్మెన్ రసమయి బాలకిషన్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, డైరెక్టర్ మామిడి హరికృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి



కళాకారులు మాగి శంకర్, గడ్డం ఉదయ్, సైదులు, భిక్షపతి, శ్రీకాంత్, రాములు, సుధాకర్, నాగలక్ష్మి, రాధ, ప్రియదర్శిని, ఇంద్ర పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాదును విజయవంతం చేయండి

తిరుమలగిరి 30 ప్రభాతవార్త

సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద జరిగే మహ ధర్నాను కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుఎస్‌పిఎస్ నాయకులు సున్నపోజు సోమయ్య, చల్లగుండ్ల సోమయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు వచ్చే పిఆర్‌సి బకాయిలను, డిఎ ఏరియర్స్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. 2023 జూన్ 30తో తెలంగాణ మొదటి పిఆర్‌సి గడువు ముగిసినందున వెంటనే రెండో పిఆర్‌సిని నియమించాలని, జూలై 2023 నుండి మధ్యంతర భృతి ఐఆర్ ప్రకటించాలని, సెప్టెంబర్ 2004 కంటే ముందు ఎన్నికై ఆలస్యంగా నియామకం చేయబడిన 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఇతర శాఖల ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని భాషా పండితులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులలో ఇతర స్కూల్ అసిస్టెంట్‌తో సమానంగా సీనియార్టీకి రక్షణ కల్పించాలని పాఠశాల విద్యాశాఖ మోడల్ స్కూల్ గురుకుల గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు వెంటనే నిర్వహించాలని రాష్ట్రంతో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పిఎస్ నాయకులు వెంకటరెడ్డి, నరేష్, మారయ్య, అంజయ్య, అజయ్‌కుమార్, సైదులు, రవిబాబు, హుస్సేన్, ఎల్లయ్య, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తిరుమలగిరి 30 ప్రభాతవార్త

తెలంగాణ సాంస్కృతిక సారధి, జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్, భాషా సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, సాంస్కృతిక సారధి ఛైర్మెన్,ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ చిత్రపటాలకు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బుధవారం పాలాభిషేకం చేశారు. సాంస్కృతిక సారధి కళాకారులు పాలకుర్తి శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ కళాకారులకు పిఆర్‌సి జీవో అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన



ఉద్యమంలో పాల్గొన్న కళాకారులను గుర్తించి సాంస్కృతిక సారధిని ఏర్పాటు చేసి అందులో ఉద్యోగాలు ఇవ్వడం, ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా 30 శాతం పిఆర్‌సి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చల్లని దీవేనల వల్లే కళాకారులంతా సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గడ్డం ఉదయ్, పల్లెల రాము, సుధాకర్, ఉపేందర్, నరేందర్, మంజుల, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించండి

తుంగతుర్తి 30 ప్రభాతవార్త

వచ్చే నెల రెండు మరియు మూడవ తేదిలలో ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆర్డివో వీరబ్రహ్మచారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అక్టోబర్ రెండు మూడవ తేదిలలో ఓటర్ నమోదుపై స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నందున ఆయా గ్రామాల్లో ఉన్న బిఎల్‌ఓలు వారి వారి పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండి ఓటర్ నమోదు దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ నెల 26, 27వ తేదిలలో మొదటి విడత ఓటు హక్కు నమోదు పూర్తయిందని అన్నారు. ఓటు హక్కు నమోదుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి



బిఎల్ఓ వివరాలు తెలుసుకోవాలని అన్నారు. గతంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ శిబిరాల్లో స్వీకరించిన దరఖాస్తులు అభ్యంతరాలపై విచారణ జరిపి సత్వరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, డిటి హరిచంద్రప్రసాద్, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు మహమూద్ అలీ, రవిందర్‌రెడ్డితో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బూత్ ఆఫీసర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

తుంగతుర్తి 30 ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై బిజెపి నాయకులు చేసే తప్పుడు ప్రచారాలు ప్రజలు విశ్వసించే స్థితిలో లేరని ఇప్పటికైనా బిజెపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధితో పాటు రైతుల శ్రేయస్సు కోసం పాటు పడుతున్న శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రతి గ్రామపంచాయతీకి 10 లక్షల రూపాయలు అభివృద్ధి నిధులిస్తూ సూర్యాపేట సభలో ప్రకటన చేసిన సందర్భాన్ని మరియు మూడోసారి అభ్యర్థిగా మన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌ను ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తూ తుంగతుర్తి మండల కేంద్రంలో అక్టోబర్ 1వ తేదిన పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని గత 10 సంవత్సరాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సాగునీరు, తాగునీరు, 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బంధు, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, రైతు రుణమాఫీ, రైతు భీమా, రోడ్లు, బ్రిడ్జిలు మొదలగు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వెంకటనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.






## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జాజిరెడ్డిగూడెం 30 ప్రభాతవార్త



పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ కోరారు. బుధవారం మండల పరిధిలోని కోడూరు గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ, నాగరాజు, భవిత్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

శాలిగౌరారం 30 ప్రభాతవార్త



మండలం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని బుధవారం వల్లాల గ్రామంలో అన్ని గ్రామాల నుంచి పాస్టర్స్ పాల్గొని ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా పాస్టర్ జిల్లా శ్యాంసన్, అధ్యక్షునిగా పాస్టర్ పాయిలి సాల్మాన్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ మురళి, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ జార్జ్, సహాయ కార్యదర్శిగా పాస్టరమ్మ రూప, కోశాధికారిగా పాస్టర్ శ్యాంబాబు, కార్యవర్గ సభ్యులుగా యేసురత్నం, జైపాల్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ టికెట్ల కేటాయింపులో బిసిలకు అన్యాయం

శాలిగౌరారం 30 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులలో బిసిలకు సరైన సీట్లు కేటాయించకుండా కెసిఆర్ తీవ్ర అన్యాయం చేశారని సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కుంభం నర్సింహగౌడ్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన ప్రకారం బిసిలకు 45-55 సీట్ల వరకు కేటాయించాలని కానీ కేవలం 23 సీట్లు ఇచ్చి బిసిలను అవమానపరిచారని అన్నారు. త క్కువ శాతం ఉన్న అగ్ర వర్ణాలకు 60 సీట్లు ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ దొరల పార్టీ అని మరోసారి నిరూపించారని అన్నారు. బిసిలలో కూడా రాజకీయ అనుభవం ఉన్న గౌడులు, యాదవులు, ముదిరాజ్‌లు, కురుమలు, రజకులు, నాయి బ్రహ్మణులు, పద్మశాలీలు ఇలా ఇంకా చాలా మంది ఉన్నారని కానీ వారిని ఓట్ల కోసం మాత్రమే వాడుకొని సర్పంచ్, ఎంపిటిసి, ఎంపిపి, జడ్పిటిసి, మున్సిపల్ ఛైర్మెన్ పదవులను భిక్షగా వేస్తున్నారని ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలుగా ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కబడ్దార్ బిసి వ్యతిరేక పార్టీ లారా రాబోయే సాధారణ ఎన్నికల్లో బిసిల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.

# సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన అర్చక సంఘం

*చండూరు.30ఆగష్టు,ప్రభాతవార్త:*

ధూపదీప నైవేద్యం పథకం కింద అర్చకులకు 10వేలరూపాయలు పెంచుతూ సిఎం కెసిఆర్ జివో విడుదల చేయడం పట్ల అర్చకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చిరువెల్లి ప్రవీణ్ శర్మ హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం ఆయన చండూరులో విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కేవలం 18వందల దేవాలయాలకు మాత్రమే ఈ పథకం ఉండేదని,కేవలం 2వేల5వందల రూపాయల వేతనం ఉండేదని,కానీ నేడు బ్రాహ్మణ శ్రేయోభిలాషి ,బడుగు బలహీన వర్గాలనను ఉన్నత స్థితిలోకి తీసుకురావాలకి కంకణం కట్టుకున్న ముఖ్యమంత్రి కెసిఆర్ వచ్చాక6 వేల 5వందలు చేశారన్నారు. మరలా ఇప్పుడు అర్చకుల వేతనాలు 10వేల రూపాయలు పెంచుతూ జివో విడుదల చేయడం ఆనందంగా ఉందని ప్రవీణ్ శర్మ అన్నారు.సిఎం కెసిఆర్‌కు బ్రాహ్మణ అర్చకుల యొక్క



ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు అఖండ ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.కార్యక్రమంలో అర్చక సంఘం కోశాధికారి వేమవరపు వెంకటరమణ,తదితర అర్చకులు ఉన్నారు.

# నెరవేరిన ఎన్ని'కల' రోడ్డు పనులు ప్రారంభం

*మర్రిగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త*

మర్రిగూడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కొన్నేళ్లుగా నిరీక్షించిన ఆర్‌అండ్‌బి రోడ్డు పనులను గత రెండు రోజులుగా అధికారులు పనులు ప్రారంభించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోలాహలంలో రూ. 44.50 లక్షలు ఆర్‌అండ్‌బి నిధులతో ఈ పనులను గత నాలుగు నెలల క్రితం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శిలాఫలకం వేసి ప్రారంభించారు. అయితే ఇటీవల వర్షాలతో గుంతలు ఏర్పడి నీరు నిలిచి ప్రయాణీకులు, వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవడంతో ప్రభాతవార్త ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీంతో ఆర్‌అండ్‌బి అధికారులు స్పందించి పనులు చేపట్టడం ప్రారంభించారు. మండల కేంద్రంలోని రాహుల్ గాంధీ విగ్రహం నుండి కొండూరు క్రాస్ రోడ్డు వరకు సీసీ రోడ్డు పనులను అధికారులు చేపట్టడం ప్రారంభించారు. అయితే ఇరువైపులా ఉన్న ఇళ్లలోకి గతంలో భగీరథ కనెక్షన్ పైపులను దగ్గరుండి సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్ పునరుద్దరిస్తున్నారు. ఒక వైపు రాజీవ్ గాంధీ సెంటర్ నుండి



గ్రామపంచాయితీ నిధులతో సీసీ రోడ్లు వేయిస్తూ ఆర్‌అండ్‌బి నిధులతో మంజూరైన పనులను సైతం ఎప్పటికప్పుడు పర్యవే క్షిస్తున్న మర్రిగూడ సర్పంచ్‌ను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# మర్రిగూడలో నేల చూపుల 'నిఘా నేత్రం'

*మర్రిగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త*

ఆధునిక కాలంలో నేర చరితుల గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించే నిఘా నేత్రాలు మర్రిగూడ మండల కేంద్రం బస్టాండ్ ఆవరణలో గత కొన్ని నెలలుగా నేల చూపులు చూస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఆవరణలో నిఘా నేత్రాలు పనిచేయకపోవడం సంబంధిత అధికారులకు సవాల్‌గా మారుతున్నాయి. ఎన్నడో చెడిపోయిన నిఘా నేత్రాలను బాగు చేయించాల్సిన నాధుడు కానీ సంబంధిత అధికారులు కరువయ్యారు. వైర్లు ఊడిపోయి కెమెరాలు నేల వైపు చూస్తున్నట్లు ఒక దిక్కు, చెట్టు కొమ్మల్లో బిక్కుబిక్కుమంటున్న కెమెరా మరో వైపు, ఫ్లెక్సీలు అడ్డంగా ఉండి ప్రయాణీకుల రద్దీని ఆకర్షించడంలో విఫలమైన నిఘా నేత్రం మరో వైపు ఈ



విధంగా మరమ్మత్తులకు గురైన సీసీ కెమెరాలకు దిక్కుమొక్కు లేని అధికారులపై ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా అదే స్థలంలో నుండి పడమర వైపు నుండి మూడు వైన్స్‌ల నుండి మద్యం మత్తులో తులతూగుతూ బస్టాండ్ ఆవరణలో గొడవలకు పాల్పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. బస్సులు, ఆటోలు, ప్రైవేట్ వాహనాలు ప్రయాణించే స్థలంలో నిఘా నేత్రాలను బాగు చేయించాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

*నాంపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త*



స్థానిక గాంధీజి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులు రాఖీ ఆకారంలో కూర్చుని రాఖీ పండుగ ప్రాముఖ్యతను గురించి వివరించారు. పాఠశాలలో చదువుతున్న అమ్మాయిలు అబ్బాయిలకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ రాఖీ అనగా రక్షణ బంధమని, చెల్లి అన్నయ్య, అక్క తమ్ముడిని మహోన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటూ కట్టేదే ఈ రాఖీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంధనాధం సురేష్, రవీందర్, కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పంచాయితీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలి

*నాంపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త*



పెండింగ్‌లో ఉన్న గ్రామప ంచాయితీ కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్యలు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలన్నారు. పంచాయితీ కార్మికుల కనీస వేతనాలు రూ. 26 వేలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లేటి హరికృష్ణ, అబ్బనబోయిన వెంకటయ్య, స్వామి, యాదగిరి, రవి, మరియమ్మ, ఎల్లయ్య, గణేష్, వెంకటయ్య, లక్ష్మయ్య, సబిత, సులోచన, పార్వతమ్మ, ఈరమ్మ, బిక్కు తదితరులు పాల్గొన్నారు.




## బిఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు

*చండూరు.30ఆగష్టు,ప్రభాతవార్త:*



యాదవులకు దక్కాల్సిన రాజ్యాధికారం దక్కాలని,వడ్డే జానయ్య యాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని నినదిస్తూ బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ నాయకులు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపుమేరకు నిరసన కార్యక్రమానికి వెళుతుండగా, చండూరు పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయినవారిలో బిఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు నేరెళ్ల ప్రభుదాస్,ఉపాధ్యక్షులు కడారి సైదులు యాదవ్, మండల మున్సిపల్ అధ్యక్షులు బుషిపాక మాణిక్యం,మునుగోడు అసెంబ్లీ కార్యదర్శి అన్నిపాక శంకర్, తదితరులు ఉన్నారు.

## ఆదర్శ పాఠశాలలో రక్షా బంధన్ సంబురాలు

*నిడమనూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో రక్షాబంధన్ సంబురాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. రక్షా బంధన్ ప్రాముఖ్యతను, అన్నాచెల్లెల అను బంధాన్ని గురించి పాఠశాల ప్రిన్సిపాల్ రంజిత, ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ కమిటీలు నియామకాలు ఏకగ్రీవ ఎన్నిక

*మర్రిగూడ, ఆగస్టు 30 ప్రభాతవార్త*



మండల యూత్ కాంగ్రెస్ కమిటీ నియామకాలు రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజ రమేష్‌యాదవ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నియామకం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా మామిడి గణేష్‌గౌడ్, సిరగోని శివ, మామిళ్ల పరమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగు దేవేందర్, ఉపాధ్యక్షులుగా సిలివేరు ధర్మ, వెంకటంపేట దశరథ, సిరసవాడ ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాటి నాగార్జున నియామకాలు ఏకగ్రీవంగా జరిగాయి. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బేత వెంకటేష్ నియామక పత్రాలను అధికారకంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రానున్న ఎని ్నకల్లో ఎమ్మెల్యేను గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, కోశాధికారి కొట్టం శ్రీను, ఐతరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



చండూరు.30ఆగష్టు,ప్రభాతవార్త: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కొండాపురం, పుల్లెంల,ఇడికుడ, నెర్మట, తుమ్మలపల్లితో పాటు పలు గ్రామాలలో యువతకు, విద్యార్థులకు క్రీడా సమాగ్రిని పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ యువత క్రీడల్లో ముందుండాలని జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణించాలని కోరారు. గత ప్రభుత్వాలు నాయకులు యువతను కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని, యువత సరైన మార్గం ఎంచు కుని నడవాలని సూచించారు. గ్రామాల లోని జెడ్‌పి హెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్యారంబోర్డులు,చెస్,క్రికెట్,వాలీబాల్,టెన్నిస్ కిట్స్ అందజేశారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోరాణించి పాఠశాలకు,ఉపాధ్యాయులకు ,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థులు తమ సమస్యలు చెప్పగా, ఎమ్మెల్యే , సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్‌లు బరిగల యాదమ్మ, సంధ్యా రాణి, నల్ల లింగయ్య, నర్సిం హారెడ్డి, తిప్పర్తి దేవేందర్, వెంక ట్‌రెడ్డి, కురుపాటి రాము లమ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు ఎత్తపు మధు సూదన్‌రావు, మండల అధ్యక్షుడు బొమ్మరగొని వెంకన్న, మాజి ఎస్ఎస్ చైర్మన్ బొబ్బల శ్రీనివా స్‌రెడ్డి, బొడ్డు సతీష్‌గౌడ్, కురుపాటి సుదర్శన్, యువత విభాగం మండల అధ్యక్షులు ఉజ్జిని అనిల్‌రావు, మాజి సర్పంచ్ దామర యాదయ్య, కురుపాటి సైదులు, కాశమల్ల అనిల్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మనబడితో పాఠశాలల్లో ఆధునిక హంగులు

### ...ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ.30ఆగష్టు,ప్రభాతవార్త: మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక హంగులతో సమూల మార్పులకు ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీకారం చుట్టారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా దేవరకొండ పట్టనంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా 2.06 కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ యన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం ప్రగతి బాటలో ముందుకు సాగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ కొత్తగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రైవేటు కార్పోరేట్ విద్యారంగాన్ని తలదన్నేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన సర్కారు విద్యకు తెలంగాణ ప్రభుత్వం జీవం పోసిందన్నారు. విద్యారంగానికి సిఎం కెసిఆర్ అధిక ప్రాముఖ్యతను ఇస్తూ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్నారని అన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంతో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటా యిస్తూ అభివృద్ధి చేస్తు న్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, ఆర్డీవో శ్రీరాములు, కౌన్సిలర్లు ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహ్మద్ రైస్, తస్మిన్ సున్నానా, ఇలియస్, ఏఈ లష్కర్, బొడ్డుపల్లి కృష్ణ, చాట్ల రాములు, బాబా అఫ్రోజ్, పొట్టమధు, జమీర్, ప్రధానో పాధ్యాయులు గోవర్ధన్, ఉపాధ్యా యులు ,అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి జోరుగా వలసలు

### రవీంద్రకుమార్‌కు అండగా ఉంటామంటున్న నియోజకవర్గ ప్రజలు



దేవరకొండ.30ఆగష్టు,ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు ఖాయం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలం ఉచారాల ,జర్పుల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 60కుటుంబాలు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి ఆయన గులాబి కండువాలు కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కార్ ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబి తీర్థం పుచ్చు కుంటు న్నాయ న్నారు. ప్రతి కార్యకర్తకుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని, పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ఉంటు ందని అన్నారు.గిరిజనుల సంక్షేమానికి ముఖ్య మంత్రి కెసిఆర్ ఎనలేని ప్రాధాన్యత ఇవ్వడం జరిగిం దన్నారు. ఈ కార్యక్ర మంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపిటిసి చింతపల్లి సుబాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, కాశిరెడ్డి, రవీందర్ రెడ్డి, మాజి ఎంపిటిసి బిక్కు నాయక్, జైహిం ద్‌రెడ్డి దాసు, చందు, సాయిరాం,పాల్గొన్నారు.

# ఘనంగా భాషా దినోత్సవం

డిండి,ఆగష్టు 30, ప్రభాతవార్త

వ్యవహారిక తెలుగుభాష పితామహుడు గిడుగు రాంమూర్తి, హాకీ దిగ్గజం



ధ్యాన్‌చంద్ జన్మదినాలను పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు రాంరెడ్డి, లాల్‌సింగ్ లను వ్యాయామ ఉపాధ్యాయుడు లెనిన్‌బాబును సహచర ఉపాధ్యాయులు జయరాజు, సృజన, రమాదేవి ధనమ్మ, రాహూఫ్ విద్యార్థులు సత్కరించారు.

# నియోజకవర్గ ప్రజలందరికి రక్షాబంధాన్ శుభాకాంక్షలు

### -ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే సునీతామహేందర్‌రెడ్డి



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : రక్షాబంధన్ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు ప్రభుత్వ విఫ్ మరియు ఆలేరు నియోజకవర్గ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేం దర్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ళ మధ్య అనుబంధాన్ని ప్రతిబిం బిస్తుందని, భారతీయ సంప్రదాయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. రాఖీతో అన్నా చెల్లెళ్ళ ప్రేమానుబందం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సోదరులంతా తమ అక్కా చెల్లెళ్ళపై అనిర్వచనీయమైన ప్రేమను కురిపించడంతో పాటు వారి రక్షణ బాధ్యతలు తీసుకోవాలని కోరారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని, ఆడబిడ్డలు అనురాగంతో తమ అన్నాదమ్ముల చేతికి రాఖీ కట్టడం గొప్ప సందర్భంగా అభివర్ణించారు

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆత్మకూరు మండలంనకు కళ్యా ణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధి దారులకు ఒక్కో క్కరికి రూ.1,00, 116ల చొప్పున 36 మందికి రూ.36,04,176 లు మంజూరుకాగా ఆ చెక్కులను బుధవారం తహసిల్దార్ ఆడెపు అండాలు సమక్షంలో సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డిల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ చిప్పలపల్లి యాదగిరి, ఏఎస్‌వో జయంత్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీచ చందర్, కోరే భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, మాధ సత్తయ్య, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# స్పష్టమైన ఓటర్ జాబితా రూపకల్పనకు సహకరించాలి

### -కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



భువనగిరి ప్రభాతవార్త: స్పష్టమైన ఓటరు జాబితీ రూపకల్పనకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ జాబితా తయారీపై సమీక్షిస్తూ... ఎలాంటి పొరిపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో అందరూ సహకరంచాలని కోరారు. సెప్టెంబర్ 19 వరకు ఓటరు ముసాయిదా జాబితా కార్యక్రమం కొనసాగుతుందని, జిల్లాలో 01.10.2023 నాటికి 18సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామ మార్పులు సవరణలు కొరకు అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సెప్టెంబర్ 2,3 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాల ద్వారా ఓటు నమోదుకు సహక రించాలని, మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు ఫారమ్ 6,7,8 ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని తెలిపారు. తేదీ 16.7. 2003 నుండి 29.8.2023 వరకు మొత్తము 16,476 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వీటిలో 3626 అమోదించబడగా, 15 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయని, మిగతా 12,835 దరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు. ఎపిక్ కార్డులకు సంబంధించి మొదటి దశలో 14,750 ఓటర్ కార్డులను, రెండవ దశలో 13,386 ఓటరు కార్డులను స్పీడ్ పోస్ట్ ద్వారా ఓటర్లకు పంపిణీ చేయడం జరిగిందని, మూడవ దశలో ఉన్నటువంటి 21,418 ఓటరు కార్డులు ముద్రణ దశలో ఉన్నాయని, వీటిని కూడా స్పీడ్ పోస్ట్ ద్వారా అందరు ఓటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా ఈవీఎం యంత్రాల ద్వారా ఓటు వేసే విధానంపై అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలపై గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డులలో మైకుల ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఎ.భాస్కర్‌రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బంటు రామచంద్రయ్య, గడ్డం వెంకటేష్, ఎ.కిరణ్, జిల్లా కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వర చారి, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.